Licenced to Post without Prepayment (AP/VJ-16/WPP/2012-13)


స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు స్థాపితం: 1930 జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

Longest Living Newspaper in Telugu Journalism

ప్రజాశక్తి

సంపుటి: 82 • సంచిక: 26 • 22-6-2012 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

Hotel D.S.R Paradise



Fully Airconditioned
250 seating capacity
L.E.D lighting Ample car parking

అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు.
ఫోన్: 2354888, 2308666
సెల్: 8008256888, www.dsrparadise.com

మైత్రి డెంటల్ క్లినిక్

- పిప్పిపళ్లకు మరియు విరిగిన పళ్లకు అత్యాధునిక లేజర్‌చికిత్స.
- ఎత్తుపళ్లు, వంకరటింకర పళ్లను సరిచేయు చికిత్స.
- పళ్లు ఊడిపోయిన వారికి కృత్రిమ దంతాలు అమర్చుట.

డా॥ ఎ. నరేంద్రనాథ్, BDS డెంటల్ సర్జన్
డా॥ శ్రీమతి ఎ. సునీత, BDS డెంటల్ సర్జన్

వెంకటరమణ థియేటర్ ఎదురుగా, దర్గామిట్ట, నెల్లూరు.
ఫోన్: 2341840, 9989100887

కిరణ్ కుర్చీ భద్రం!

18 స్థానాల ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఘోర పరాజయం రాష్ట్ర ప్రభుత్వ పతనానికి దారి తీస్తుందన్న పరిశీలకుల అంచనాలు ఫలించడం లేదు. ఉపఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ కార్యకర్తలనే కాక, ఎమ్మెల్యేలను కూడా నైరాశ్యానికి గురి చేసిన మాట నిజమే. జగన్ అండ దొరికితే తప్ప రాజకీయ భవిష్యత్తు వుండదన్న నిశ్చితాభిప్రాయం కల్గిన మాట నిజమే. కానీ అటు వైపు జగన్ నుంచి ఇటువంటి వలస పక్షులకు ఆహ్వానం అందడం లేదు. కిరణ్ సర్కారు కూలాలంటే కనీసం ముప్పై మంది ఎమ్మెల్యేలు పార్టీ మారాల్సి వుంటుంది. అవసర సమయంలో టిఆర్ఎస్, మజ్లిస్ వంటి పార్టీలు కాంగ్రెస్‌ను సమర్థిస్తాయి కాబట్టి, ఒకేసారి అంత మంది వలస ప్రకటిస్తే తప్ప ప్రభుత్వానికి ప్రమాదం ఏర్పడదు. అయితే కాంగ్రెస్ నుంచి వస్తామని సందేశాలు పంపుతున్న వారి పట్ల జగన్ చాలా జాగ్రత్తలు పాటిస్తున్నాడు. ఎమ్మెల్యేలుగా ఇప్పటికే ప్రజలలో వ్యతిరేకత తెచ్చుకొని, గబ్బు పట్టినవారిని తాను దరిచేర్చుకొంటే లేనిపోని చీకాకులు తప్పవన్నది ఆయన భయం. తనపై సానుభూతి వున్నప్పటికీ, వీరిపై వ్యతిరేకత వల్ల ప్రజలు ఓట్లు వేయకుంటే అనవసరంగా సీట్లు కోల్పోవాల్సి వస్తుందన్నది జగన్ ఆలోచన. అందు వల్లనే ఎమ్మెల్యేల వలస విషయంలో ఏ మాత్రం తొందరపడడం లేదు.

రంగారెడ్డి జిల్లాకు చెందిన

కొరవ 14వ పేజీలో

అమ్మదాన్నలకు అవసరం! రండి. చూడండి. నిర్ణయించండి.
ప్రభవ
అడ్మిషన్లు ప్రారంభం
మన పిల్లల తొలి బడి!
ప్లేక్లాస్ + LKG + UKG
ప్రభవ
టాడ్లర్ కేర్ - మూడేళ్ల లోపు పిల్లకు పరిమితి సీట్లు కలవు.
మూడేళ్ల నుండి ఆరేళ్ల పిల్లల బడి
The School for Three to Sixers!
పాగతోట, నెల్లూరు - 524001. ఫోన్: 2333767, 94935 81278

ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ వంశీ సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల



పళ్ళపుల ప్రత్యేకతలు
పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్లతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్లు అమర్చుట.
ఇంప్లాంటేషన్.
రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
ఎత్తుపళ్లు, వంకరపళ్లు సరిచేసే చికిత్స.
మరియు

డా॥ వంకెవోలు వంశీకృష్ణా రెడ్డి M.D.S
Prosthodontist & Implantologist (కట్టుడుపళ్ళ నిపుణులు)
16-4-348, సాయిబాబా గుడి దగ్గర, గాంధీబొమ్మ సెంటర్, నెల్లూరు.
ఫోన్:0861-2354040, 9949120099

శ్రీ సుమతీనాథ్ భగవాన్ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం




ప్రాణప్రతిష్ఠ మహోత్సవం
జూన్, 22 శుక్రవారం ,2012
వేదిక
ముండపాల వీధి, నెల్లూరు

భగవాన్ శ్రీ సుమతీనాథ్
ప్రతిష్ఠ మహోత్సవ పర్యవేక్షకులు
పరమ పూజ్య ఆచార్య
శ్రీ రాజ్‌యష్ సూరేశ్వరజీ మహారాజ్
పరమ పూజ్య ఆచార్య
శ్రీ రవీంద్ర సూరేశ్వరజీ మహారాజ్

నిర్వాహకులు
శ్రీ జైన్ శ్వేతాంబర్ మూర్తిపూజక్ సంఘ్-నెల్లూరు
| అందరికీ ఇదే మా ఆహ్వానము |

V.S యూనివర్సిటీ పరిధిలో వరుసగా రెండవసారి యూనివర్సిటీ
2012 ప్రథమ సంవత్సర ఫలితాలలో B.Com లో యూనివర్సిటీ
2012 ద్వితీయ సంవత్సర ఫలితాలలో B.Com లో యూనివర్సిటీ
B.Sc., మరియు B.Com లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు
1st UNIVERSITY



శ్రీ చంద్రారెడ్డి డిగ్రీ కాలేజి
(అగ్రగామి విద్యాసంస్థ)
ఫోన్ 2319493 6531316
C.చంద్రారెడ్డి, డైరెక్టర్ K.ప్రతాప్‌రెడ్డి, కరస్పాండెంట్

సేద్యమే జీవనాధారం

వచ్చే వారం ఈ సమయానికి ప్రణబ్ ముఖర్జీ భారత రాష్ట్రపతిగా ఎన్నికైపోయి వుంటాడు. ఎన్డీఏ వంటి ప్రతి ప్రక్షాల పరిస్థితి చూస్తుంటే, కనీసం పోటీ పెట్టడానికి కూడా శక్తి లేదని అర్థమై పోతున్నది. ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్తే, నార్త్‌బ్లాక్‌కు కొత్త ఆర్థిక మంత్రి రావాలి. ఇప్పటి అంచనా ప్రకారం ఆనంద్‌శర్మ ఆ అవకాశాన్ని అంది పుచ్చుకొంటాడని తెలుస్తున్నది. ఆయనైనా, లేదా ఆ స్థానంలో ఎవరు వచ్చినా మొదటి ప్రాధాన్యత దివాలా స్థితిలో వున్న దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడమే. ప్రణబ్ ముఖర్జీ, మన్మోహన్‌సింగ్‌లు ప్రపంచం గర్వించే ఆర్థికవేత్తలే కావచ్చు. కానీ వారి ఆర్థిక విధానాలు దేశాన్ని సంక్షోభంలోకి నెట్టాయన్నది వాస్తవం. ఈ పతనానికి, అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్ ధరలు, ఐరోపా దేశాల దివాలా స్థితి, రూపాయి మారక విలువ పతనం వంటి కారణాలు పైకి కన్పించేవి మాత్రమే. అసలు నిజం – గత ఇరవై ఏళ్లుగా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం. 1990 దశకంలో పివి.నరసింహారావు ఆర్థిక సంస్కరణలు ప్రారంభించినప్పటి నుంచి భారతదేశం మౌలికంగా వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అన్న వాస్తవాన్ని విస్మరించారు. పరిశ్రమలు, సేవల రంగానికి ఇచ్చిన ప్రాధాన్యతలో పదో వంతు కూడా వ్యవసాయానికి ఇవ్వలేదు. 1960 దశకంలో అప్పటి ప్రధాని ఇందిరమ్మ, ఆనాటి వ్యవసాయ మంత్రి సి.సుబ్రహ్మణ్యం ద్వయం ప్రదర్శించిన దూరదృష్టి ఫలితంగా భారత ప్రజానీకం ఆహారం కోసం అమెరికాను దేబిరించవలసిన దుర్గతి నుంచి స్వయం పోషక స్థాయికి చేరుకొన్నది. ఆకలో రామచంద్రా అని అలమటించే దౌర్భాగ్యం నుంచి, ఆహార ధాన్యాల నిల్వకు వసతి లేని స్థాయికి చేరుకొన్నాం మనం. అయితే మన్మోహన్‌సింగ్ అనుసరించిన అపసవ్య విధానాల వల్ల మరొకసారి భారతదేశం ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాల్సిన హీనస్థితికి చేరుకొంటున్నది.

మన దేశంలోని మొత్తం భూభాగంలో 46శాతం వ్యవసాయ యోగ్యమైనదని అంచనా. చైనా వంటి దేశాలలో ఇది 11శాతం కూడా లేదు. పారిశ్రామికంగా, సాఫ్ట్‌వేర్ వంటి సేవల పరంగా ఎంత అభివృద్ధి సాధించినప్పటికీ ఈనాటికీ మన దేశంలో నూటికి 65 మంది గ్రామాలలో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ 65శాతాన్ని విస్మరించి, 35శాతం ప్రజల మీదనే తన దృష్టిని కేంద్రీకరిస్తున్నది. అందువల్లనే మన దేశ ఆర్థిక అభివృద్ధి బలుపుగా కాక వాపుగా మిగిలి పోతున్నది. పట్టణాలలో అపర కుబేరుల సంఖ్య ఎంతగా పెరిగి పోతున్నదో, గ్రామాలలో కటిక దరిద్రుల సంఖ్య అంతకు రెట్టింపు పెరుగుతున్నది. ప్రజల జీవన ప్రమాణాలు ఆశించిన మేర పెరగక పోవడానికి వ్యవసాయ రంగం మీద ఆధారపడిన వారి బ్రతుకులు అస్తుబిస్తుగా వుండడమే కారణం. ఒరిస్సా, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలలో ఈనాటికీ కోట్లాది మంది ప్రజలు దయనీయమైన పరిస్థితిలో జీవిస్తున్నారు. రెండు పూటల తినడానికి తిండి లేని కటిక దరిద్రం అనుభవిస్తున్నారు. ఆకలి కేకలు పెట్టే జనాన్ని ఒక పక్క పెట్టుకొని, నగరాలలో సంపన్న వర్గాలను మాత్రమే సంతోష పెట్టడం మన్మోహన్‌సింగ్, ప్రణబ్ ముఖర్జీ వంటి ఆర్థికమంత్రులు చేసిన తప్పిదం.

జమీన్‌రైతు

నిజమైన భారతదేశం గ్రామాలలోనే వున్నదని, గ్రామ స్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్మా గాంధీ చేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే. కొత్తగా ఆర్థిక మంత్రిత్వం స్వీకరించే వారెవరైనా ఆ స్ఫూర్తిని మనసుకు ఎక్కించుకోవడం చాలా అవసరం. మన దేశానికి సేద్యమే జీవనాధారం అన్న నిజాన్ని గ్రహించి, నూతన ఆర్థిక విధానాలు రూపకల్పన చేస్తేనే వాస్తవికమైన ఆర్థిక అభివృద్ధిని చూడగలుగు తాము. భూ విస్తీర్ణం దృష్ట్యా చైనా కంటే ఎన్నో రెట్లు అధికంగా వున్న మనం, ఉత్పత్తి రీత్యా చూస్తే ఎంతో వెనుకబడి వున్నామన్నది కఠిన వాస్తవం. మన దేశంలోని వ్యవసాయ యోగ్యమైన భూమిలో ఉత్పత్తిని కనీసం రెట్టింపు స్థాయికి తీసుక వెళ్లగలిగితే యావత్ ప్రపంచానికి తినడానికి తిండి పెట్టగల స్థోమత వుంది మనకు. అందుకు స్పష్టమైన, నిర్దిష్టమైన విధానాల రూపకల్పన జరగాలి. ప్రణబ్, మన్మోహన్‌సింగ్‌లు విస్మరించిన ఆ అవసరాన్ని నూతన ఆర్థిక మంత్రి తీరుస్తారని ఆశిద్దాం.

జనవాక్కు

రాజీవ్ యువకిరణాలేవీ?

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువకిరణాలు ఇంతవరకు ఏ నిరుద్యోగి వాకిట్లోకి ప్రసరించాయో ఎవరికీ అంతుపట్టడం లేదు. డిసెంబర్ 2012లోగా లక్ష ఉద్యోగాల కల్పన లక్ష్యంతో ఈ పథకాన్ని ఎంతో అట్టహాసంగా ప్రకటించారు. కాని ఇంతవరకు ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారన్న లెక్కలు ప్రభుత్వం దగ్గరలేవు. రాష్ట్రంలో 10లక్షల మంది నిరుద్యోగులున్నట్లు అంచనా. ఒకవైపు ఆహారసంక్షోభం, మరోవైపు ఉద్యోగాన్వేషణ, పేద కుటుంబాలలో జరుగుబాటులేని పరిస్థితి అన్నీ కలగలిపి నిరుద్యోగ యువత నాలుగురోడ్ల కూడలిలో దిక్కుతోచని స్థితిలో వుంది.

పి.సతీష్ నెల్లూరు

పర్యావరణాన్ని కాపాడుదాం!

ప్రస్తుతం దాదాపు అన్ని ప్రదేశాలలో పర్యావరణ అసమతుల్యం రాజ్యమేలుతున్నది. దీనికి ప్రధాన కారణాలు అన్ని రకాల కాలుష్యాలు విపరీతంగా పెరగడం, పచ్చని చెట్లు కనుమరుగవడం, నీటి నిల్వ ప్రదేశాలు కనుచూపు మేరలో లేకపోవడం, కాంక్రీటు భవంతుల నిర్మాణం ఊపందుకోవడం, విచ్చలవిడిగా ఏ.సిల వాడకం ఇవన్నీ వెరసి పర్యావరణాన్ని సమూలంగా దెబ్బతీస్తున్నాయి. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడానికి పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే ప్రధానకారణం. ఇప్పటికైనా ప్రభుత్వాలు, ప్రజలు మేలుకోవాలి. పర్యావరణ సమతుల్యతకు చేయిచేయి కలిపి ముందుకు నడవాలి.

సిహెచ్. సురేష్‌బాబు కావలి

షేక్స్‌పియర్ జయంతి ఉత్సవాలు!

మహాకవి షేక్స్‌పియర్ 448 జయంతి ఉత్సవాలు ఈ యేడాది ప్రపంచమంతా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలల్లోని ఆంగ్లశాఖలు షేక్స్‌పియర్ నాటకాలు లేదా నాటకాల్లోని కొన్ని ప్రముఖ భాగాలను ప్రదర్శించడంతోపాటు ఆయన రచనలపై సదస్సులు నిర్వహిస్తే బాగుంటుంది. కావలి జవహర్‌భారతి కళాశాలలో 1960 ప్రాంతంలో షేక్స్‌పియర్ నాటకోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహింపబడినాయి. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఈ వ్యవహారంలో చొరవ చూపి కనుమరుగైపోతున్న ఈ ఆంగ్లనాటకకర్తను మరోమారు జనానికి జ్ఞప్తికి తేవాల్సి వుంది.

ప్రొఫెసర్ నాగరాజారావు హైదరాబాదు

కుట్రతోనే కేసులో ఇరికించారు!

వైఎస్ జగన్ కాంగ్రెస్‌పార్టీలో వుండి వుంటే ఆయనకు కేంద్రమంత్రి పదవి అనంతరం సిఎం పదవి ఇచ్చి వుండేవారమని రాష్ట్రకాంగ్రెస్ వ్యవహారాల

కొరవ 14వ పేజీలో

70 ఏళ్ల క్రితం ఈవారం

26-6-1942
పేజీలు : 8 వెల: అణా

సుబాసుకు హిట్లరిచ్చిన బిరుదు

సుబాస్ చంద్రబోస్‌కు హిట్లర్ "ఇండియా ఫ్యూరర్"(జర్మనీ భాషలో నాయకుడని అర్థం) అనే బిరుదం ఇచ్చారట. "హిజ్ ఎక్సలెన్సీ" బిరుదుతో విదేశాంగ రాయబారి హోదా గూడా సుబాసుబాబుకు ఇవ్వబడిందట. జర్మన్ ముఖ్య పట్టణమైన బెర్లిన్‌లో సుబాసు చంద్రబోస్ విదేశీ విలేఖరులకు ఎరుకపరచారట. సుబాసుబాబు నల్లటి యూనీఫారం ధరించాడట.

కంట్రోలు

ప్రభుత్వ కంట్రోలు ఆర్డినెన్సు గత 22వ తేది నుండి అమలులో బెట్టింది. ఆహార పదార్థాలు పండించు వారిలో వకరొకరి మధ్య తప్ప, యితరులెవ్వరూ 20 మణుగులకు పైన ప్రభుత్వం వారి లైసెన్సు లేనిదే కొనకూడదు, అమ్మగూడదు, నిల్వ చేయకూడదు అని శాసించారు.

పచ్చి ఎరువుకు శిస్తా?

పిడూళ్లో పిల్లిపెసర చల్లుకుంటే శిస్తు ఛార్జి జేశారు. ప్రపంచంలో ఏ వింతలు – వినోదాలు చూడవలె నన్నా వెంకటగిరి ఎస్టేట్‌లోనే చూడవచ్చు. వెనుక ఎరువు కోసం వేసే పిల్లిపిసర వగైరాలకు శిస్తు ఛార్జి వేయడం లేదని హుకుం చేశారు. ఇప్పుడో పిడూళ్లో మాగాణిలో పిల్లిపిసర వేస్తే శిస్తు ఛార్జివేసి దుంపదెంపుతున్నారు. గవర్నమెంటులో కూడా శిస్తు మాఫీగానే ఉంది. ఈలాటి పైర్లకు

"అంధేకా దర్బార్ – పిత్తల్‌కా దర్వాజా"
ఎవర్ని అడిగేది? ఎవరు జవాబు చెప్పేది?
"పన్ను దండే కింకర్ల నడిగితే తన్న వస్తారు"

–ఒక రైతు

50 ఏళ్ల క్రితం ఈవారం

22-6-1962
పేజీలు: 12 వెల: 0-20 న.పై

ఆంధ్ర రాజధానిలో సంజీవయ్య!

ఆంధ్ర రాజధానికి విచ్చేసిన సంజీవయ్యకు లభించిన ప్రజల స్వాగత సత్కారాలు సర్దార్ పటేల్, నెహ్రూ గార్లకు తప్ప ఇటీవల ఎవ్వరికీ లభించలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా సంజీవరెడ్డి వచ్చినపుడు అప్పటి మంత్రులు ఏదో ఒక మిషతో ముఖం తప్పించేవారు కానీ సంజీవరెడ్డి గారి మంత్రివర్గ సభ్యులందరూ సంజీవయ్యకు స్వాగతమివ్వడం విశేషం. సంజీవరెడ్డి గారు ఆచరించి చూపిన ఈ సాంప్రదాయం ఆదర్శప్రాయమైనది; ప్రశంసనీయమైనది.

– మా హై.వి

మైకా ప్రాంతంలో యురేనియం

కలిచేడు ప్రాంతంలో మైకా పరిశోధనకు విచ్చేసిన భారత భూగర్భ సర్వే బృందం అచ్చట యురేనియం గూడా ఉన్నట్లు కనుగొన్నదని తెలుస్తున్నది. యురేనియం అణు ఉత్పత్తికి అవసరమైన అతి ముఖ్యమైన ఖనిజం.

– మా.వి

ఎస్పీ బదలీ

నెల్లూరు పోలీస్ సూపరింటెండెంటు పి.వి.రంగయ్య నాయుడు రిక్రెషర్ కోర్సుకు పోతున్నందున వారి బదులుగా పివిజి కృష్ణమాచారి గారు ఎస్పీగా నియమింపబడినారు.

రంగయ్యనాయుడు సౌమ్యుడు, మంచివాడు. కానీ ఆ సౌమ్యత వారిని మంచి వారనిపించిందిగానీ జిల్లాలో పోలీస్ శాఖకు మంచి పేరు తేలేకపోయింది.

నెల్లూరు ముచ్చట్లు

ఆలస్యంగా నెల్లూరు ఫలితం!

నెల్లూరు పార్లమెంటు స్థానానికి జరిగిన ఉపఎన్నికలను పురస్కరించుకొని 15వ తేది ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజిలో జరిగిన కౌంటింగ్ ప్రక్రియ ఆలస్యంగా జరిగింది. కౌంటింగ్ కేంద్రానికి ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి ముందుగా రాకపోవడంతో మిగతా అధికారులు కూడా ఉదాసీన వైఖరి చూపారు. దీనివల్లే 1693 పోస్టల్ బ్యాలెట్లను లెక్కించను ఒకటిన్నర గంట సమయం పట్టింది. కావలి, కోవూరు కౌంటింగ్ కేంద్రాల్లో ఆరంభం నుంచి కౌంటింగ్ ఆలస్యంగా నడిచింది. దీని వల్లే రాష్ట్రంలో ఉపఎన్నికలు జరిగిన అన్ని నియోజకవర్గాల ఫలితాలు ప్రకటించాక గానీ నెల్లూరు పార్లమెంటు స్థానం ఫలితాన్ని ప్రకటించలేక పోయారు. నెల్లూరు పార్లమెంటు సభ్యునిగా గెలుపొందిన రాజమోహన్‌రెడ్డికి సాయంత్రం 3.30 గంటలకు కలెక్టర్ ధృవీకరణ పత్రం అందించారు.

చినుకులు రాలాయి!

ఋతుపవన ప్రభావం వల్ల 17వ తేది నుంచి నెల్లూరులో చినుకులు రాలుతున్నాయి. 20వ తేది వరకు చెప్పుకోతగ్గ వర్షం పడలేదు.

విద్యుత్ కోతలుండవ్!

జిల్లాలో విద్యుత్ కోతలపై ట్రాన్స్‌కో ఎస్ఇ నందకుమార్ రోజుకో రకంగా మాట్లాడుతుంటారు. 17వ తేది నుంచి రాత్రివేళల్లో జిల్లాలో ఎక్కడా విద్యుత్ కోతలు విధించమని ప్రకటించారాయన. వర్షాలు బాగా పడితే విద్యుత్ కోతలు అసలుండవన్నారు. ప్రకటించినట్లు విద్యుత్ కోతలు అమలు చేయండి సారు... చాలు!

ప్రజాతీర్పును శిరసావహిస్తా!

నెల్లూరు లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును శిరసావహిస్తానని కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తిక్కవరపు సుబ్బరామిరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయమై ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఓటమి విషయాన్ని ప్రక్కనబెడితే అతి తక్కువ కాలంలోనే నెల్లూరు ప్రజలతో ఓ ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. ఎన్నికల్లో నా కోసం కష్టపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు. గెలుపొందిన మేకపాటి రాజమోహన్‌రెడ్డికి అభినందనలు తెలియజేసి తనలోని దొడ్డ మనసును టిఎస్ఆర్ చాటుకొన్నారు.

పది అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకొంటాం!

2014లో జరిగే సాధారణ ఎన్నికల్లో జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు, నెల్లూరు పార్లమెంటు స్థానాన్ని తిరిగి కైవసం చేసుకొంటామని ఎమ్పీగా గెలుపొందిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. గెలుపొందాక డిక్లరేషన్ పత్రం తీసుకొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. నెల్లూరులో వైకాపా గెలుపు గొప్ప విషయం. ఈ విజయ సారధులు నెల్లూరు ప్రజలు. దీనికిగాను ప్రజలకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. వైకాపా కార్యకర్తలు, నాయకులకు ఈ విజయం అంకితం చేస్తున్నాను. భవిష్యత్తు మొత్తం వైకాపాదే. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాజమోహన్‌రెడ్డి ఉద్వేగంతో చెప్పారు.

వాళ్లది నీచచరిత్ర!

స్వర్గీయ ఎసి సుబ్బారెడ్డి మినహా మిగతా ఆనం కుటుంబ చరిత్ర మొత్తం నీచమైనదేనని వైకాపా నేత డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఉపఎన్నికల కౌంటింగ్ అనంతరం ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజిలో విలేకరులతో మాట్లాడుతూ తమ కుటుంబానికి 80 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని ఆనం బ్రదర్స్ చెప్పుకొంటుంటారు. అదంతా నీచచరిత్ర. ఈ కుటుంబంలోని వ్యక్తులు వేసే వేషాలకు నెల్లూరు సిటీ, రూరల్ ప్రజలు విసిగివేసారి వైకాపాకు రికార్డుస్థాయిలో ఓట్లు వేసి తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు.

విపరీతంగా పెరిగిన కూరగాయల ధరలు!

నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్‌లో కూరగాయల ధరలు మండి పోతున్నాయి. వంకాయలు, బెండకాయలు, క్యారెట్, బీరకాయలు, పందిరి చిక్కుళ్లు, బీన్స్‌లు కిలో 50 రూపాయలకు తక్కువకు ఏదీ రావడం లేదు. టమోటా, పచ్చిమామిడి కాయలు, మునక్కాయలు, ఆకుకూరల ధరలు మాత్రం ఓ మోస్తరుగా అదుపులో ఉన్నాయి. పెరిగిన రేట్లు పెట్టి సామాన్య, మధ్యతరగతీయులు కూరగాయలు కొని తినలేకపోతున్నారు.

నేరేడు పండ్లు కిలో 170 రూపాయలు!

సిమ్లా, ప్యూజీ ఆపిల్‌తోపాటు అన్ని రకాల పండ్ల ధరలను ఈ సీజన్‌లోనే దొరికే నేరేడు పండ్లు అధిగమించాయి. ఆపిల్ కిలో 120, ద్రాక్ష 100, మామిడి పండ్లు 40 రూపాయలకు దొరుకుతుంటే ఈ మధ్యే నెల్లూరు మార్కెట్‌కు వచ్చిన నేరేడు పండ్లు 170 రూపాయలు పలుకుతున్నాయి. ఈ రేటు విని సామాన్యులతోపాటు స్థితిమంతులు కూడా అదిరిపోతున్నారు.

గుణపాఠమయ్యింది!

నెల్లూరు పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు గుణపాఠం నేర్పించిందని రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి వ్యాఖ్యానించారు. 18వ తేదీ ఇందిరాభవన్‌లో నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాల పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల లోపల బలోపేతం చేయను ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఫలితాలు తనకు గుణపాఠం అయ్యాయని మాత్రం వివేకా ఒప్పుకోక పోవడం విశేషం.

చందాదారులకు మనవి

- చందా పంపించేటప్పుడు తమ చందా నెంబరు, పూర్తి పేరు, చిరునామా తెలియపరచండి.
- మీ చందా నెంబరు, చందా ఏ తేదికి అయిపోతుందో, అడ్రసు రేపరు మీదనే ముద్రించి వుంటుంది.
- 'జమీన్‌రైతు' చందాదార్లు తమ చందాను ఎం.ఓ/డి.డి లేదా Online లో ఆంధ్రాబ్యాంక్, విఆర్‌కాలేజ బ్రాంచి, నెల్లూరు అకౌంట్ నెంబర్: 106811011000423లో ZAMINRYOT పేరుతో జమచేయవచ్చు. సకాలంలో చందా చెల్లించవలసినదిగా కోరుతున్నాము.
- చెక్కులు స్వీకరించబడవు.

జీవిత చందా రూ.1000/-

సంవత్సర చందా

స్వదేశంలో రూ.200/-

విదేశాలకు రూ.1000/-

జమీన్‌రైతు

పాగతోట, నెల్లూరు - 524 001

ఫోన్: 0861 - 2327354

సెల్: 98489 66190

పకడ్బందీగా కానిస్టేబుళ్ల రాత పరీక్షలు!

నెల్లూరులో కానిస్టేబుళ్ల పోస్టులకుగాను వ్రాత పరీక్షలు 17వ తేది పకడ్బందీగా జరిగాయి. డికెడబ్ల్యు కాలేజి, నారాయణ ఇంజనీరింగ్ కాలేజీల్లో జరిగిన ఈ పరీక్షలకు 4,300 మంది హాజరయ్యారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న నలుగురిని అరెస్టేచేసి వారిపై కేసులు నమోదు చేశారు.



నెల్లూరు డికెడబ్ల్యు కాలేజీలో జరిగిన పోలీసు కానిస్టేబుళ్ల వ్రాత పరీక్షకు పెద్ద సంఖ్యలో హాజరైన యువతులు.

కృష్ణపట్నంలో కోస్ట్‌గార్డ్ కార్యాలయం!

కృష్ణపట్నంలో కోస్ట్‌గార్డ్ కార్యాలయాన్ని 18వ తేది కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి పళ్లంరాజు ప్రారంభించారు. కృష్ణపట్నం కేంద్రంగా నిత్యం రెండు నౌకలు పహారా కాస్తుంటాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

మద్యం షాపులకు లాటరీ!

జిల్లాలోని 348 మద్యం షాపులను లక్కీడిప్ పద్ధతిలో వేలంవేసి 26వ తేదీ ఖరారు చేస్తారు. పాత పాలసీలో మద్యం షాపులకు టెండర్లు నిర్వహించినప్పుడు 378కోట్లు ఆదాయం రాగా కొత్త విధానంలో అది 128.68 కోట్ల రూపాయలకు పరిమితం కావడం విశేషం.

కాంగ్రెస్ నేతపై కలెక్టర్ అసహనం

ఓటర్ల జాబితాలో తప్పులొచ్చాయంటూ తనను కలిసిన కాంగ్రెస్ నేతపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి. ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లడం వలన అత్యధికులు ఓటు హక్కును వినియోగించుకోలేక పోయారని కాంగ్రెస్ నాయకుడు యాలమూరి రంగయ్యనాయుడు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ ఓటర్ల జాబితాలో తప్పులున్నట్లు మీకిప్పుడు తెలిసిందా, గతంలో మేము అడిగినప్పుడు ఎవ్వరూ పలుకలేదు, మాట్లాడలేదు. సమావేశం నిర్వహించి పిలిస్తే హాజరు కాకుండా ఇప్పుడొచ్చి తప్పులొచ్చాయంటే ఎలా అని అసహనం ప్రదర్శించారు.

సెలవులో జెసి

జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్ 16వ తేది నుంచి వారం రోజులపాటు సెలవులో వెళ్లారు. ఎజెసి లక్ష్మీకాంతం జెసి విధులు నిర్వహిస్తారు.

పోలీసు గ్రౌండ్‌లో వాకింగ్ కుదరదట!

పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో పలు ప్రాంతాల ప్రజలు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వస్తుంటారు. ఇది చాలా ఏళ్లుగా జరుగుతున్నది. విశాలమైన మైదానంలో యువకులు, వృద్ధులు రన్నింగ్, జాగింగ్ చేస్తుంటారు. ఉన్నట్లుండి ఇటీవల కొన్ని రోజులుగా నగర వాసులను ఎవ్వరినీ గ్రౌండ్‌లోకి అనుమతించడం లేదట. రెండు గేట్ల వద్ద పోలీసులు ఉండి లోపలకు ఎవ్వరూ వెళ్లడానికి వీలు లేదని చెప్తుండడంతో ఇదేమిటని ప్రశ్నించిన వారికి మాకేం తెలియదు ఎస్పీగారు ఎవ్వరినీ పోనివ్వవద్దన్నారు అని చెప్తున్నారట. దీంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎస్పీగారూ ఇది సరైన నిర్ణయం కాదు. ఒకసారి ఆలోచించండి.

వజ్రం - బంగారం - వెండి ఫ్యాక్టరి అవుట్‌లెట్

BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై* తరుగు 6% నుండి - కూలి లేదు.

వెండి వస్తువులపై* తరుగులేదు - కూలిలేదు.

డైమండ్స్ పై 10% తగ్గింపు*

*T&C Apply

గోల్డ్ ప్యాలెస్

ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు.

ఫోన్: 2331133, 2327611

సిల్వర్ ఫ్యాక్టరి అవుట్‌లెట్

925 STERLING SILVER* EXPORT QUALITY

వెండి వస్తువులపై* తరుగు లేదు, కూలి లేదు.

*T&C Apply

సిల్వర్ ప్లాజా

EXCLUSIVE SILVER SHOW ROOM

(A Unit of Gold Palace)

ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు.

ఫోన్: 2331132, 2331121

రామనారాయణరెడ్డి రాజీనామా చేయాలి!



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయరెడ్డి.

బిజెపి నేత కర్నాటి డిమాండ్

నెల్లూరు లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందడంపై నైతిక బాధ్యత వహిస్తూ ఆర్థిక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఆంజనేయరెడ్డి డిమాండ్ చేశారు. 16వ తేది బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గంలో విజేతకంటే కాంగ్రెస్ పార్టీకి 33 వేలకు పైగానే ఓట్ల వ్యత్యాసం ఉండడం ఆయన పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. దీనికి నైతిక బాధ్యతగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాజీనామా చేయడం సముచితమన్నారు. వైకాపాకు నెల్లూరు లోక్‌సభ ఉప ఎన్నికల్లో మూడు లక్షల వరకు ఆధిక్యత రావడంతో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీలకు దిమ్మ తిరిగేలా చేసిందన్నారు. ఈ ఉప ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ధరావత్తు కోల్పోయిందన్నారు. దేశ చరిత్రలోనే ఇలా జరగడం ప్రథమమని వ్యాఖ్యానించారు. గత మూడేళ్లలో రాష్ట్రంలో 50 స్థానాల వరకు ఉప ఎన్నికలు జరగ్గా అందులో అధికార కాంగ్రెస్ పార్టీకి దక్కిన స్థానాలు రెండు మాత్రమేనన్నారు. తరచూ ఉప ఎన్నికల వల్ల ప్రజాధనం దుర్వినియోగమౌతుందని, ఈ వ్యవహారంలో ఎన్నికల సంస్కరణలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంజనేయరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి మిడతల రమేష్ కూడా పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై జరిగిన ప్రమాద తీవ్రతను అద్దం పట్టే దృశ్యం.

క్షణ కాలంపాటు కనురెప్ప మూత పడడం మూలానో, ఏమరుపాటో, నిద్ర కారణంగానో, మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తుండడం వలన ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దైవ దర్శనానికి వెళ్లాలన్న ఆత్రుతతో కుటుంబ సభ్యులతో వాహనంలో వెళ్తూ డ్రైవర్ రెప్పవేయడంతో తిరిగిరాని లోకాలకు వెళ్లేవారు కొందరైతే, కన్ను మిన్ను కానక సరదాలు తీర్చుకొనేందుకు, ఖుషీగా గడిపేందుకు మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రమాదాలు చేసే వారి సంఖ్య అధికంగానే ఉంటోంది. జాతీయ రహదారిపై ఇటీవల జరిగిన ప్రమాద ఘటనలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ఫత్తేఖాన్‌పేట వద్ద వెన్నెల హాస్పిటల్ నిర్వాహకుడైన డాక్టర్ శ్యామ్ తనతో సన్నిహితంగా మెలిగే నర్సుతో కలసి వస్తూ కనుపర్తిపాడు క్రాస్ రోడ్డు వద్ద ఓల్వో బస్సును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో డాక్టర్ ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జయ్యింది. వాహనం నడుపుతున్న డాక్టర్ శ్యామ్, ప్రక్కనే ఉన్న నర్సు అక్కడికక్కడే మృతి చెందారు. రాంగ్‌రూట్‌లో వస్తూ యాక్సిడెంట్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అలాగే వాహనంలో మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటన నగరంలోని వైద్యుల్లో చర్చనీయాంశమయ్యింది. కొన్ని నెలల క్రిందట కొందరు వైద్యులు ఇలాగే యాక్సిడెంటుకు గురై మృత్యువుతో పోరాడి బయటపడ్డారు. ఈ ఘటనకు మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడమే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఇవి డాక్టర్లలో తీవ్రమైన చర్చకు దారితీస్తున్నాయి.



వైఎస్ ఘాట్‌లో నివాళులర్పిస్తున్న నెల్లూరు ఎమ్పీ రాజమోహన్ రెడ్డి.

ఇడుపులపాయలో మేకపాటి నివాళి!

కడప జిల్లా వేంపల్లె మండలంలోని ఇడుపులపాయలోని వైఎస్ ఆర్ ఘాట్‌ను నెల్లూరు ఎమ్పీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి 16వ తేది సందర్శించారు. వైఎస్ సమాధిపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల వల్లే రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా అభ్యర్థులు విజయం సాధించగలిగారన్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గాలికి కొట్టుకుపోయాయన్నారు. భవిష్యత్తులో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాజమోహన్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాజమోహన్‌రెడ్డి వెంట కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఇడుపుల పాయకు వెళ్లారు.

పుస్తకాలు లేవు - యూనిఫాం లేదు!

జిల్లావ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకొన్నాయి. పిల్లలు వేసవిలో ఆటలకు స్వస్తిచెప్పి బడిబాట పట్టారు. కానీ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పుస్తకాల కొరత వెన్నాడుతుంది. అధికారులు ఎన్నో ఆర్భాటపు ప్రకటనలు చేసినా పాఠ్య పుస్తకాలు సకాలంలో విద్యార్థులకు చేర్చడంలో ఎదురయ్యే సమస్యను అధిగమించలేక పోతున్నారు. బడులు తెరిచే సమయానికి అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలు ప్రతి పాఠశాలకు చేరాల్సి ఉండగా యదావిధిగా ఈ ఏడాది అరకొరగానే పుస్తకాలు చేరాయి. ఒకటి, రెండు తరగతులకు 6, 7 తరగతులకు ముఖ్యమైన పుస్తకాలు ఇంతవరకు అందలేదు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పూర్తిగా అందించకుండానే ఉపాధ్యాయులకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ఎందుకన్న ప్రశ్న తలెత్తుతుంది. మరోవైపు విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే యూనిఫాం కూడా ఇంతవరకు అందలేదు. అరకొర వచ్చినప్పటికీ సరైన కొలతలు లేక విద్యార్థులు ధరించేందుకు వీలుగా లేక బాల, బాలికలు ఇబ్బంది పడాల్సి వస్తోంది. వీటిపట్ల శ్రద్ధ చూపాల్సిన విద్యాశాఖ అధికారులు దానిని ప్రక్కనపెట్టి వర్గపోరులో మునిగి పోతుండడంతో విద్యార్థులు సమస్యలతో సహవాసం చేయాల్సి వస్తోంది.

మనీస్కీం బాధితుల అరణ్య రోదన!

విజయకుమార్ గారు మీరేం చేస్తున్నారు?



విమర్శలపాలవుతున్న సిబిసిఐడి డిఎస్పీ.

ఎదురు చూపులు తప్ప ఎలాంటి న్యాయం జరగని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు జిల్లాలో మనీస్కీం బాధితులు. గత ఏడాదిగా మనీస్కీం పేరుతో ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించుకొని కోట్ల రూపాయలు స్వాహాచేసిన ఈ వ్యవహారంపై సిఐడి అధికారులు విచారణ చేపట్టారు. ఒక సంవత్సరానికి పైగా విచారణ సాగుతుందే తప్ప బాధితులకు ఎలాంటి న్యాయం జరిగిన దాఖలాలు లేవు. ప్రతిరోజూ సిఐడి కార్యాలయానికి రావడం తమ డబ్బు తిరిగి ఇప్పించమని అధికారులను వేడుకోవడం నిత్యకృత్యమైంది. అధికారులు రోజూ ఎవరో ఒకరిని పట్టుకోవడం, విచారిస్తున్నామని చెప్పడం, అరెస్టు చేయడం తప్ప ఇంతవరకు తమ గురించి పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మరోవైపు కీలకమైన వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. అధికారులు వీరిని విచారించే సమయంలో రాష్ట్రంలో పలువురు ప్రముఖ రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులతో సంబంధం ఉన్నట్లు తెలుస్తోందట. వారి పేర్లతో గల లెటర్‌హెడ్‌లు, ఇతరత్రా కీలక సమాచారం లభ్యమైనట్లు సమాచారం. ఏడాదిగా విచారణ ఒక కొలిక్కి రాక బాధితులకు న్యాయం జరగకుండా పోతుండడంతో సిఐడి అధికారులపైనా చాలా ఆరోపణలు వస్తున్నాయి.

ఎస్సీ విద్యార్థులకు కేంద్రం స్కాలర్‌షిప్పు!

సరికొత్త పథకం

జిల్లాలో షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్పు అందించనుంది. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ పథకం 2012 – 13 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10 తరగతి చదివే విద్యార్థులను స్కాలర్‌షిప్పుకు ఎంపిక చేస్తారు. తల్లితండ్రుల ఆదాయం ఏడాదికి రెండు లక్షల రూపాయలకు మించకూడదు. డేస్కాలర్‌కు 150 రూపాయలు, హాస్టల్ విద్యార్థులకు 350 రూపాయలు లెక్కన సంవత్సరానికి పది నెలల పాటు అందిస్తారు. కేంద్రం అందించే ఇతర స్కాలర్ షిప్పులు పొందకూడదు. జిల్లా విద్యాశాఖ విద్యార్థుల పూర్తి వివరాలను సేకరించి కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది.

ప్రభుత్వ వైద్యుల ఆందోళన!

ప్రభుత్వ వైద్యుల పనితీరుపై తరచూ వస్తున్న విమర్శలు, ఆరోపణల నేపథ్యంలో వారు నిర్వహిస్తున్న ప్రైవేటు ప్రాక్టీస్‌పై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిషేధం విధించనుంది. ప్రభుత్వం నుంచి ప్రతి నెలా క్రమం తప్పకుండా వేలాది రూపాయలు వేతనం తీసుకుని విధులకు దుమ్మా కొడుతూ ప్రైవేటు ప్రాక్టీసు నిర్వహించేవారు అనేక మంది ఉన్నారు. దీంతో ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు వైద్యం అందకుండా పోతుంది. ప్రజలకు సరైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో

ప్రైవేటు ప్రాక్టీసుపై నిషేధం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా లక్ష్యాలు మాత్రం నెరవేరకుండా పోతున్నాయి. ఎక్కువ సమయం ప్రైవేటు ప్రాక్టీస్‌కు కేటాయిస్తుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లడంతో ప్రైవేటు ప్రాక్టీస్‌పై నిషేధం విధించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

● సొంత ఊరులో

వంటేరు బలం తగ్గింది!

బ్రాహ్మణక్రాకలో వైకాపాకు మెజార్టీ



నెల్లూరు పార్లమెంటు స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకొన్నాయి. తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసిన వంటేరు వేణుగోపాలరెడ్డి స్వగ్రామం బ్రాహ్మణక్రాక. అక్కడ ఈ ఎన్నికల ఫలితాల్లో ఆయన కంటే వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డికి 1134 ఓట్లు అధికంగా వచ్చాయి. ఈ ఎన్నికలలో గతంలో వంటేరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీలో వుండిన సోదరులైన వంటేరు జయచంద్రారెడ్డి, రఘురామిరెడ్డి తదితరులు కలసికట్టుగా సహకరించారు. గతంలో వంటేరు అనుచరుడిగా వుండి ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో చేరిన మేదరమెట్ల కృష్ణారెడ్డి ఈ దఫా మేకపాటికి మద్దతు ఇచ్చాడు. ఇప్పటివరకు వేణుగోపాలరెడ్డి పోటీ చేసిన ప్రతి ఎన్నికలో సొంతూరైన బ్రాహ్మణక్రాకలో ఓటింగ్ పూర్తిస్థాయిలో అనుకూలంగా వుండేది. దివంగత యానాదిరెడ్డి సైతం ఇక్కడ ఓట్లు చీల్చలేకపోయాడు. అలాంటిది ఈ ఉప ఎన్నికలలో ఆయనకు ఓట్లు తగ్గడం కృష్ణారెడ్డి ప్రభావం అని చెప్పుకొంటున్నారు.

కావలిలో మరీ క్షీణించిన పారిశుద్ధ్యం!

కావలి పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. చెత్తను తొలగించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించే మునిసిపాలిటీ సిబ్బంది ఉప ఎన్నికల సాకు చూపి అసలు పారిశుధ్య పనులను పట్టించుకొనేవారేరీ?

ప్రక్కనబెట్టడంతో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. కమిషనర్, ఇతర అధికారులు ఎన్నికల విధుల్లో వుండడంతో క్రిందిస్థాయి సిబ్బంది చెత్త తొలగించడం, పారిశుధ్యాన్ని మెరుగు పరచడం తమ విధి కాదన్నట్లు వ్యవహరించడంతో పట్టణంలో పారిశుధ్యం క్షీణించింది. దీనికి తోడు పందుల సంచారం అధికం కావడంతో ప్రజలు ఎక్కడ అంటురోగాలు ప్రబలుతాయోనని హడలిపోతున్నారు. గాలికి చెత్తంతా కొట్టుకొచ్చి చెల్లాచెదురౌతున్నా పట్టించుకొనేనాధుడే లేకపోవడంతో కావలి చెత్తమయమైంది. ఇక పొంగి పొర్లుతున్న మురుగునీటి గురించి చెప్పనవసరం లేదు. మునిసిపల్ సిబ్బందిని చెత్తను తొలగించాలని, పట్టణాన్ని శుభ్రంగా వుంచాలని పలుమార్లు కోరినా పట్టించుకోవడం లేదని మాజీ కౌన్సిలర్ ఆత్మకూరు బ్రహ్మయ్య ఆరోపిస్తున్నారు.

కావలి ఆస్పత్రిలో రోగుల కష్టాలు!

ధోరణి మారని సిబ్బంది, డాక్టర్లు.

ఎందరు హెచ్చరికలు చేసినా, ఉన్నతాధికారులు ఆగ్రహించినా కావలి ఏరియా వైద్యశాల పనితీరు మెరుగుపడడం లేదు. వివిధ మండలాలకు చెందిన ప్రజలు ఈ ఆస్పత్రికి వైద్య చికిత్సల కోసం వస్తుంటారు. వైద్యులు, సిబ్బంది వున్నప్పటికీ రోగులకు మాత్రం సరైన చికిత్స అందడం లేదు. దీనిపై పలుమార్లు శాసనసభ్యుడు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. చివరకు జనరేటర్ సదుపాయం వున్నా దానిని వేసే దిక్కులేకుండా పోయింది. కరెంటు కోతల కారణంగా ఆస్పత్రిలో వుండే రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక ఆపరేషన్‌కు సిద్ధమైన వాళ్ల పరిస్థితి మరీ ఘోరం. జనరేటర్ వేయాలని ఎవరైనా కోరితే వారికి ఆస్పత్రి సిబ్బంది డీజిల్ కొరతగా వున్నందున జనరేటర్ వేయలేకపోతున్నామని సమాధానమిస్తున్నారట. ఉక్కపోత భరించలేక ఆపరేషన్ చేయించుకొన్న రోగులు ఇన్‌చార్జి డాక్టర్‌ను సంప్రదిస్తే వుంటే వుండండి, లేకపోతే వెళ్లిపోండని దురుసుగా మాట్లాడుతున్నట్లు రోగులు ఆరోపిస్తున్నారు. ఎమర్జెన్సీ కేసుల్లో డబ్బుగల వాళ్లు వస్తే మాత్రం జనరేటర్‌ను క్షణాల్లో సిద్ధం చేస్తుండడం హాస్పిటల్ సిబ్బంది తీరును తెలియజేస్తుంది. అద్దెకు ఇచ్చిన అంగళ్ల నుంచి నెలనెలా లక్షలాది రూపాయలు బాడుగ రూపంలో వస్తున్నా వైద్య సిబ్బంది నిధులు లేవని, డీజిల్ లేదని చెప్తుండడం విమర్శలకు దారి తీస్తుంది.

కావలి – బెంగుళూరు ఓల్వో బస్సు రద్దు!

ఇదేం రాజకీయం?


కావలి ఆర్టీసి డిపో నుంచి బెంగుళూరుకు వెళ్లే ఓల్వో బస్సును రద్దు చేయడంపై తీవ్ర దూమారం రేగింది. ఈ ప్రాంత ప్రజల ప్రయాణానికి ఎంతో సౌలభ్యంగా వున్న ఈ బస్సును రద్దు చేస్తూ ఆర్టీసి అధికారులు తీసుకొన్న నిర్ణయం రాజకీయ వివాదంగా మారింది. కొందరు అధికార పెద్దల ప్రోద్భలం కారణంగానే దీనిని రద్దు చేస్తున్నారంటూ కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేత రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆర్టీసి అధికారులతో దీనిపై మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే దీనిని ప్రవేశపెట్టి అప్పుడే ఎందుకు రద్దు చేస్తున్నారని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఆదాయం లేదు అన్న సాకు చెప్తున్నారని, వాస్తవానికి అది కారణం కాదన్నారు. కొందరి రాజకీయ నేతల ఒత్తిళ్ల వల్లనే ఆర్ఎం ఈ నిర్ణయం తీసుకొన్నారని ఆరోపించారు. కావలి నుంచి వందలాది మంది ప్రయాణీకులు బెంగుళూరుకు ఈ ఓల్వో బస్సులో ప్రయాణిస్తుంటారని అన్నారు. ఎంతో సౌకర్యంగా వుండే దీనిని రద్దు చేసినట్లయితే ప్రయాణీకులు బయట జిల్లాలకు చెందిన ప్రైవేట్ బస్సులపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. దీని వలన ఛార్జీలు భారం అవుతాయన్నారు. ప్రయాణీకుల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకొని ఈ నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని లేదంటే ప్రయాణీకులతో కలసి డిపోను ముట్టడిస్తామని హెచ్చరించారు.

బిట్రగుంటలో పినాకినీ స్టాపింగ్!

● సాధించిన బీద మస్తాన్‌రావు



ఎంతోకాలంగా బిట్రగుంట వాసులు ఎదురు చూస్తున్న పినాకిని ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్ కోరిక ఎట్టకేలకు నెరవేరనుంది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు పినాకిని ఎక్స్‌ప్రెస్ ఇక్కడ నిలపాలని కోరుతున్నారు. పలుమార్లు పార్లమెంటు సభ్యులకు, శాసనసభ్యులకు దీనిపై వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో స్థానిక శాసనసభ్యుడు బీద మస్తాన్‌రావు పినాకిని ఎక్స్‌ప్రెస్‌ను బిట్రగుంటలో నిలుపుదల చేయిస్తానని హామీ ఇచ్చి దానిని నిలబెట్టుకోనున్నాడు. ఆయన ఢిల్లీ స్థాయిలో రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి దీనిని సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. పినాకినికి ఇక్కడ స్టాపింగ్ ఇవ్వడం వలన వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులతోపాటు విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా వుంటుంది. ఈ నెల 30లోపల ఇది అమలవుతుందని ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు ప్రకటించారు.





కృష్ణపట్నం పోర్టులో కోస్టు గార్డ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి పల్లంరాజు. చిత్రంలో కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్పీ రమణకుమార్ వున్నారు.



నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి ఎమ్పీగా గెలుపొందిన మేకపాటి రాజమోహన్‌రెడ్డికి డిక్లరేషన్ ఫారాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి బి.శ్రీధర్‌రెడ్డి.



ఉదయగిరి అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి డిక్లరేషన్ ఫారాన్ని అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి బివి.రమణ. ప్రక్కన ఎస్పీ రమణకుమార్, కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి.



నెల్లూరు ప్రియదర్శిని కాలేజీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులో అదనపు జెసి లక్ష్మీకాంతం, ఇతర అధికారులు.

యంత్రాలతో ఉపాధి పనులు

బోగోలు మండల స్పెషాలిటీ ఇది!

బోగోలు మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో చేయిస్తున్నారని మండలంలోని ఉపాధిహామీ కూలీలు ఆరోపిస్తున్నారు. పాత బిట్రగుంట పంచాయితీలోని పడమటి చెరువు పనుల్లో కూలీలు కాకుండా యంత్రాలను వినియోగిస్తున్న విషయం తెలుసుకొన్న కూలీలు ఆ ప్రాంతానికి వెళ్లి పనులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ చెరువు పనుల కోసం 4.5లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఎన్నికల ముందు జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులు చేశామని, రోజుకు 150 నుంచి 250 మంది వరకు పని వుంటుందన్నారు. అలాంటిది తమను ప్రక్కనపెట్టి యంత్రాలతో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. దీని వలన తాము ఉపాధి కోల్పోయామన్నారు. ఇంత బహిరంగంగా యంత్రాలను ఉపయోగించి ఉపాధి హామీ పనులు చేస్తున్నా మండల అధికారులెవ్వరూ పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉపాధి కూలీలు మాత్రం తమ పొట్టకొడుతున్న వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

● వెంకటగిరి చేనేత సొసైటీ స్థలాలపై

విజిలెన్స్ విచారణ!

బయటపడ్డ అక్రమాలు

వెంకటగిరి చేనేత సొసైటీ స్థలాల విక్రయాలు, కబ్జాలపై విజిలెన్స్ విచారణ చేపట్టింది. జరిగిన రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసిన నేపథ్యంలో విజిలెన్స్ డిఎస్పీ షేక్ బాబు ఆధ్వర్యంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. నాలుగు బృందాలు దర్యాప్తులో పాలుపంచుకొంటున్నాయి. చేనేత సొసైటీల్లోని ప్రతి కట్టడాన్ని పరిశీలించి అందులో నివాసం వుంటున్న వారి వద్ద నుంచి వివరాలు సేకరించడం తోపాటు డాక్యుమెంట్లను తనిఖీ చేశారు. వారి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. మొత్తం 24 ప్లాట్లలో వున్న గృహాలను విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. వెంకటగిరి రాజాలు విలువైన స్థలాలను సొసైటీకి ధారదత్తం చేశారు. వీటిలో చాలా భాగం కబ్జాకు గురికాగా, మరికొన్నింటిని అక్రమంగా విక్రయించినట్లు విచారణలో తేలింది. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అప్పటి చేనేత సొసైటీ అధ్యక్షుడు నీలా సుబ్బరాయులుపై క్రిమినల్ కేసు నమోదు చేశారు అధికారులు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విజిలెన్స్ అధికారులు తమ దర్యాప్తును ముమ్మరం చేశారు. వారి విచారణలోను నిబంధనలకు విరుద్ధంగా స్థలాల విక్రయాలు జరిగాయన్న అభిప్రాయానికి విజిలెన్స్ అధికారులు వచ్చినట్లు సమాచారం. పూర్తి విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని డిఎస్పీ తెలిపారు.

● స్మగ్లర్ల చేతుల్లో

రేషన్ బియ్యం!

సూళ్లూరుపేటలో ఇదో వ్యాపారం

పేదలకు అందాల్సిన రేషన్‌బియ్యం స్మగ్లర్ల చేతిలోకి వెళ్తుందనేందుకు ఇటీవల సూళ్లూరుపేటలో జరిగిన ఘటనే ఉదాహరణ. ఇటీవల స్థానికంగా వుండే ఒక రైస్‌మిల్లులో 118 బస్తాల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైస్‌మిల్లు లీజుదారుడిని ఈ బియ్యం ఎక్కడిదని ప్రశ్నిస్తే నాకేమీ తెలియదని సమాధానం ఇచ్చాడట. అధికారులు మాత్రం లీజుదారు వేనాటి ప్రవీణ్‌కుమార్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఈ బియ్యం విలువ రూ.1.8 లక్షలు వుంటుందని విలువ కట్టారు. ఇలాంటివి ఎన్నో. దొరికితేనే దొంగలు అన్న చందంగా వుంది. బియ్యం అక్రమ రవాణా చేసే వారి పరిస్థితి. ప్రభుత్వం పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం చాలాకాలంగా స్మగ్లర్ల చేతుల్లోకి వెళుతూనే వుంది. ఇది అందరికి తెలిసిన బహిరంగ రహస్యం. అన్నీ తెలిసినా అధికారులు మాత్రం మిన్నకుండి పోతున్నారు. ఈ స్మగ్లర్లలో వర్గపోరు తలెత్తి ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేస్తున్న కారణంగానే రేషన్‌బియ్యం పట్టుపడుతున్నది తప్ప అధికారుల పనితనం ఏదీ లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో దాడి చేసి పట్టుకుంటున్నారు అధికారులు. స్మగ్లర్ల మధ్య విభేదాలు లేకపోతే రేషన్‌బియ్యం అక్రమ రవాణా బయట పడదనేది ఈ ప్రాంతంలో విన్పిస్తున్న మాట.

కళ్లముందే ఎండిపోతున్న పైర్లు

● సూళ్లూరుపేట రైతుల లబోదిబో

మండే ఎండలు ఒకవైపు, తీవ్రమైన కరెంటుకోత మరోవైపు, ఎడగారులో పెట్టిన పైర్లు కళ్ల ముందే ఎండిపోతుండడంతో అన్నదాతల పరిస్థితి దయనీయంగా వుంది. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడిపోయారు రైతులు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో నీటి సౌకర్యం వున్న గ్రామాల్లో మే, జూన్ నెలల్లో ఎడగారుగా వరిపైరు నాటుతుంటారు. ఈ కాలంలో పైరుపై చీడపీడల సమస్య పెద్దగా వుండకపోవడం తోపాటు, మంచి దిగుబడి రావడం, ధాన్యం ధర బాగా పెరిగి లాభాలు వస్తాయని రైతుల నమ్మకం. అయితే ముందుగా నార్లు పోసుకొన్నప్పటికీ ఈ ఏడాది కాస్తున్న ఎండల్ని చూసి మామూలు కంటే సగానికి సగం తగ్గించి నాట్లు వేశారు. జూన్ మొదటి వారంలో పడాల్సిన తొలకరి జల్లులు పడకపోవడంతో పాటు రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. దీనికి తోడు గత నెలరోజులుగా విద్యుత్‌శాఖ లెక్క లేకుండా కోత విధిస్తూరైతులతో ఆడుకొంటోంది. రోజుకు ఏడు గంటలు ఇవాల్సిన కరెంటు రెండు మూడు గంటలు కూడా అందక పైర్లు నిలువునా ఎండిపోతున్నాయి. దీనికి తోడు ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలు రైతులకు శరాఘాతం అయ్యాయి. పెట్టుబడులు గతంతో పోలిస్తే మూడురెట్లు అధికం అయ్యాయి. ఇంత ఖర్చుపెట్టి పైరు వేసినప్పటికీ విద్యుత్ కోత, నీటి కొరత కారణంగా ఎండిపోతున్న పంటను చూసి రైతులు లబోదిబో మంటున్నారు.

జిమ్మీరైతు
పాగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
చందాలకు
98489 66190

● వెంకటగిరి

స్కూళ్లలో క్రీడా మైదానాల కొరత!

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోను తగిన శిక్షణ ఇవ్వాల్సి వున్నప్పటికి వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోగల పలు ప్రైవేట్ పాఠశాలల్లో క్రీడా మైదానాలు కన్పించడం లేదు. ఈ ప్రాంతంలో 90 ప్రాథమిక, 9 ప్రాథమికోన్నత, 7 ఉన్నత పాఠశాలలు, రెండు ఎయిడెడ్, 16 ప్రైవేట్ పాఠశాలలు వున్నాయి. వీటిలో ప్రభుత్వ పాఠశాలల్లో అరకొరగా క్రీడామైదానాలు వుండగా ప్రైవేట్ పాఠశాలల్లో మైదానం అనే మాటే లేదు.

పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

ఇరుకు గదులు, అరకొర సౌకర్యాల నడుమ కొనసాగే పాఠశాలలే కన్పిస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు చదువు చెప్పడం, ర్యాంకులు తెచ్చు కోవడం, డబ్బు సంపాదించడం తప్ప పిల్లలలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలన్న ఆలోచన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు లేకపోవడంతో ప్రతిభ వుండి విద్యార్థులు క్రీడల్లో వెనుక బడిపోతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆ ఉద్దేశం లేకపోవడంతో పిల్లలు కేవలం ర్యాంకుల సాధనకే పరిమితం అవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలకు క్రీడామైదానం వుండాల్సి వున్నప్పటికీ అదెక్కడా అమలు కావడం లేదు. ఫలితంగా విద్యార్థులు ఆటలు ఆడక, శారీరక, మానసికోల్లాసం కరువవుతోందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

మెట్ట రైతుల వెతలు!

సాగునీటి సమస్యతో సతమతం అవుతున్న రైతాంగాన్ని విద్యుత్ కోతలు మరింత దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా మెట్టప్రాంత రైతులు ఎడాపెడా విధిస్తున్న విద్యుత్ కోతల వలన తీవ్రంగా నష్టపోతున్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ, సజ్జ, రాగి తదితర వాణిజ్య పంటలను సాగు చేస్తున్నారు. తొలకరి పలకరింపులు లేక, బోరు నీరు సాగుకు అందక, విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం మెట్ట ప్రాంతం కావడం, ఈ ప్రాంతంలో నీటి నిల్వకు ఎలాంటి రిజర్వాయర్ లేకపోవడం, ఎస్ఎస్ కెనాల్ ప్రారంభ దశలోనే ఆగిపోవడం,

విద్యుత్ కోతతో ఇబ్బందులు

తెలుగుగంగ కాలువ ద్వారా చెన్నైకు నీటి సరఫరాకే అధికారులు ప్రాధాన్యమిస్తుండడంతో రైతులు బోర్లపై ఆధారపడి పంటలు పండించుకోవాల్సిన పరిస్థితులు ఎదురౌతున్నాయి. విద్యుత్ కోతల కారణంగా నీరు సకాలంలో అందక పంటలు ఎండి అప్పులపాలు కావాల్సి వస్తోందని వాపోతున్నారు రైతులు. రైతాంగం సమస్యలను దృష్టిలో వుంచుకొనైనా ప్రజాప్రతినిధులు చెక్ డ్యాంలు నిర్మించాలని, ఎస్ఎస్ కాలువ, తెలుగుగంగ బ్రాంచి కాలువ, సైదాపురం వద్ద కైవల్యానదిపై వంతెన నిర్మాణాలు త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకొంటున్నారు.

ప్రేక్కదారి పడుతున్న ఇందిరమ్మ గృహాలు!

ప్రభుత్వం పేదలకు గృహవసతి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రక్కదారి పడుతోంది. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ఇళ్లను కొందరు దళారులు కాంట్రాక్టుల పేరుతో చేజిక్కించుకొని నాసిరకంగా ఇళ్లు నిర్మించి పేదలను నిలువునా దగా చేస్తున్నారు. అల్లూరు మండలంలో ఇలాంటి అక్రమాలు చోటు చేసుకొంటున్నాయి. రామాపురం, అల్లూరు హరిజనవాడ, గిరిజన కాలని, చెర్లో సంఘం, బోడిసత్రం, ఆర్‌డిఆర్ గిరిజన కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇందిరమ్మ పథకం క్రింద ఎస్సీ, ఎస్టీలకు 65వేల రూపాయలను ప్రభుత్వం అందజేస్తుంది. ఐకెపి నుంచి 20వేల రూపాయలు, కావలి శాసనసభ్యుడు బీద మస్తాన్‌రావు బిఎంఆర్ ట్రస్టు తరపున గిరిజనులకు ఐదువేల రూపాయలు కేటాయించారు. ఇదే

అల్లూరులో ఈ పథకం తీరిది.

అదనుగా భావించిన దళారులు పేదలను ఏమార్చి, వారికి కల్లబొల్లిమాటలు చెప్పి, మీరు నిర్మించుకొంటే బిల్లులు సరిగా రావు, తాము కట్టించి ఇస్తామని చెప్తూ నాసిరకంగా ఇళ్లు నిర్మించి పేదల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని దగా చేస్తున్నారట. ఇందులో హౌసింగ్ సిబ్బందికి సంబంధాలున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఆర్‌డిఆర్ కాలనీకి చెందిన మహిళ తనకు జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు దృష్టికి తీసుకెళ్లిందట. ఆయన దీనిపై అధికారులకు సమాచారం ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందట. మొత్తం మీద పేదల ఇళ్లను అవకాశంగా మలచుకొని జేబులు నింపుకొంటున్నారు దళారులు.

సిమెంట్ గోడౌన్‌తో కష్టాలు!

● సూళ్లూరుపేటవాసుల సతమతం


సిమెంటు గోడౌన్ నుంచి వస్తున్న దుమ్ము వలన సూళ్లూరుపేట ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. పట్టణ నడిబొడ్డున వుండే పాండురంగస్వామి గుడి వీధిలో వుంది ఈ సిమెంటు గోడౌను. నిత్యం రద్దీగా వుండే ఈ ప్రాంతంలో మూడు కళ్యాణ మండపాలు, శ్రీ బాలాంజనేయస్వామి గుడి వుంది. పార్మిల్ లారీల గోడౌన్, మునిసిపల్ కార్యాలయం ఇక్కడే వున్నాయి. ఇక టీ అంగళ్లు, టిఫిన్ సెంటర్లు, చిల్లర అంగళ్లు వాహనాల రాకపోకలతో ఎప్పుడు కిటకిటలాడుతుంటుంది ఈవీధి. అలాంటి చోటే సిమెంటు గోడౌన్ వుండడంతో ఆ బస్తాలు లోడింగ్, అన్‌లోడింగ్ చేసే సమయంలో విపరీతంగా సిమెంటు దుమ్ము లేస్తుండడంతో పరిసరాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మునిసిపల్ అధికారులు, సామాన్య ప్రజలు వివిధ పనులకై ఈ వీధిలోకి వస్తుంటారు. తెరలు తెరలుగా దుమ్ము ధూళి వ్యాపిస్తుండడం, సిమెంటు అంతా ఆహార పదార్థాలపై పడడం, ఆ దుమ్మును పీల్చాల్సి వస్తుండడంతో అనారోగ్యానికి గురౌతున్నారు పలువురు. ఈ సిమెంటు దుమ్మును పీల్చడం వల్ల శ్వాసకోస సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెప్తున్నారు. పలుమార్లు అధికారులకు ఈ సమస్యను విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



జగన్ తుఫానుతో జిల్లా రాజకీయం బీభత్సం

కాంగ్రెస్ పైకప్పెగిరితే దేశం గుడిసె కూలింది!

- సుబ్బరామరెడ్డిది పెద్ద మనసు
- ఆనమోళ్లు అంత అధములా?
- సోమిరెడ్డి తప్పుకోవడం ఉత్తమం
- దోచుకున్న వారికి దోచినంత
- ఉభయ పార్టీలలో నైరాశ్యం
- కొత్తగా వలసలేవీ వుండవు



లోక్‌సభ ఉపఎన్నిక ముగియడంతో జిల్లా రాజకీయ వాతావరణంలో తుఫాను వెలిసినట్లుంది. తలలు తెగిపడిన చెట్లు, గాలికి కప్పెగిరి పోయిన గుడిసెలు, గట్లు తెగిన చెరువులు, గండ్లు పడిన రోడ్లతో తుఫాను తర్వాత కన్పించే బీభత్స వాతావరణం జిల్లా రాజకీయాలలోనూ కన్పిస్తున్నది. గెలిచిన జగన్ పార్టీ సంతోష సంబరాలలో మునిగి తేలుతున్నది. అంత భారీ గెలుపు వూహించలేదు. ఓడిన కాంగ్రెస్‌కు అంత దారుణమైన శిక్ష తమకెందుకు పడిందో బోధపడడం లేదు. వూడ్చుక పోయిన తెలుగుదేశం పార్టీకి తమ ఉనికి ఎందుకు మాయమైందో అసలే తలకెక్కడం లేదు. కాంగ్రెస్ అభ్యర్థి తిక్కవరపు సుబ్బరామిరెడ్డికి ఈ ఉపఎన్నికలో గాలి తనకనుకూలంగా లేదన్న నిజం నామినేషన్ వేయడానికి ముందే తెలుసు. ఆయన కుటుంబీకులు జరిపించిన సర్వే నివేదిక ఆ విషయాన్ని స్పష్టంగా తేల్చి చెప్పింది. అయినాసరే, సోనియా గాంధీ చెప్పింది కాబట్టి పోటీ చేయకతప్పదన్న నిశ్చయంతో వచ్చారాయన. ఏ దశలోనూ తనలో ఓటమి అనుమానం వుందన్న సూచన బయటపడకుండా వ్యవహరించారు. నూటికి నూరుపాళ్లు గెలుస్తామనే ధీమా ప్రదర్శిస్తూ ఆశించిన దానికంటే అధికంగా వనరులు క్రుమ్మరించారు. మెజార్టీ అంత భారీగా ఎందుకుందన్న ప్రశ్న ఒక్కటి తప్ప, ఓటమికి ఆయనేమీ కృంగి పోలేదు. అసలు అంత శ్రమ, నష్టం జరిగాయన్న ఆలోచనే లేకుండా ఓట్ల లెక్కింపు పక్కరోజే విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రమాద బాధితుల పరామర్శకు వెళ్లిపోయారు. అక్కడ నుండి నేరుగా ఢిల్లీ చేరుకొన్నారు. ఎన్నికలలో తాను చేసిన హామీలు నేరవేర్చే పని మొదలు పెట్టాడు. కేంద్రమంత్రిణి అంబికా సోనీని కలిసి నెల్లూరులో ఎంతో కాలంగా పెండింగ్‌లో వున్న ఎఫ్‌ఎం రేడియో స్టేషన్ విజ్ఞప్తి విన్పించారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే దాన్ని రప్పించడానికి ఆమె నుంచి మాట తీసుకొన్నారు.

మరొకప్రక్క ఎన్నికల ప్రచార సమయంలో ఓటర్లకు చేసిన వాగ్దానాల అమలుకు ఒక ప్రత్యేక బృందాన్ని నెల్లూరుకు పంపారు. వారు గ్రామాలకు వెళ్లి, ఓటు వేశారా లేదా అన్న విచారణ లేకుండా ఇచ్చిన మాట ప్రకారం తాము చేయవలసిన పనులను చేపడుతున్నారు. సుబ్బరామిరెడ్డి గారి మనసు ఎంత విశాలమైనదో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. పరాజయ పరాభవం అందించారనే అక్కసు లేకుండా పెద్ద మనసుతో వ్యవహరించడం ద్వారా సుబ్బరామిరెడ్డి గారి స్థాయి పెరుగుతున్నది. పదవి కోసం తాను నెల్లూరుకు రాలేదని, పుట్టిన వూరి రుణం తీర్చుకోవడం కోసం వచ్చానని ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాట తప్పకుండా వ్యవహరిస్తున్న సుబ్బరామిరెడ్డి, తతిమా రాజకీయవాదులకు ఒక ఆదర్శంగా మిగులుతున్నారు.

కాంగ్రెస్ భవిష్యత్తేమిటి?

అయితే అభ్యర్థిలో కన్పిస్తున్న ధీమా పార్టీలో ఎంత మాత్రం లేదు. జిల్లా కాంగ్రెస్ వాదులలో నీరసం, నిస్పృహ, నిరుత్సాహం తాండవిస్తున్నాయి. కార్యకర్తలలో సైతం ఏ మాత్రం మనోధైర్యం మిగల లేదు. తమ భవిష్యత్తు ఏమిటన్న ఆందోళన అందరిలోనూ మెదలుతున్నది. 1994 ఎన్నికలలో జిల్లాలో కాంగ్రెస్ తుడిచి పెట్టుక పోయింది. ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవలేదు. ఆ తర్వాత పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాలేదు. కానీ ఆ పరిస్థితులు ఆనాడు ఏ ఒక్క కాంగ్రెస్‌వాదిలోనూ నైరాశ్యాన్ని కల్గించలేదు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమన్న తత్వంతో పార్టీ చురుకుగా మెలిగింది. 1983 నాటి ఎన్టీఆర్ ప్రభంజనంలో కూడా అదే ధీమా వ్యక్తమైంది. కానీ ఇప్పుడు ఒక్క ఉపఎన్నిక కాంగ్రెస్ వ్యవస్థ జవసత్వాలు సమస్తాన్ని జావకార్చి పారేస్తున్నది. ఆనాటికి నేటికి వున్న తేడా – నాయకత్వమే. ఆ రెండు సందర్భాలలో నేదురుమల్లి జనార్దనరెడ్డి జిల్లా పెత్తనం చేశాడు. కార్యకర్తలలో, నాయకులలో నిరాశ, నిస్పృహలు ఏర్పడకుండా ఉత్సాహపరిచాడు. ఎవరికి ఏ పని పడినా, తన స్వంత పలుకుబడితో చేసి పెట్టేవాడు. ఏదో ఒక కార్యక్రమం పెట్టి, అందరినీ ఏకత్రాటి మీద నడిపి పార్టీని బ్రతికించాడు. ఇప్పుడాయన చురుకుగా లేడు. జిల్లా స్థాయిలో కాంగ్రెస్‌కు నాయకుడన్న వాడే లేడు. జనార్దనరెడ్డి స్థానంలోకి తాను రావాలని ఆనం రామనారాయణరెడ్డి చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఆయన్ను నాయకుడిగా అంగీకరించడానికి ఏ ఒక్కరూ సిద్ధంగా లేరు. అందుకు కారణం – స్వార్థం. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డదుడ్డంగా సంపాదించడం, అలివిమాలిన అహంకారం ప్రదర్శించడం. అందరినీ కలుపుక పోవాలన్న ఉదారత్వం రామనారాయణ రెడ్డిలో ఏ కోశాన లేదు. దానికి తోడు ఆయన అన్న వివేకానందరెడ్డి అలబరితనం ఆ కుటుంబం అంటేనే పార్టీలోనే కాక, జనంలో కూడా అసహ్యం పుట్టేట్లు చేస్తున్నది. అంత గలీజు రాజకీయవాదిని భరించడం మా తరం కాదని నెల్లూరు రూరల్, నగర నియోజకవర్గ వర్గాల ప్రజలు ఈ ఎన్నికలలో విస్పష్టంగా తేల్చి చెప్పేశారు. నెల్లూరు నగరంలో కాంగ్రెస్‌కు 20శాతం కూడా ఓట్లు పడలేదు. కేవలం జగన్ గాలి వల్ల జరిగిన అనర్థం కాదిది. అంతకు మించి ఆనం వారి మీద జనం వ్యక్తం చేసిన తిరస్కార ఫలితం. నగరంలోని కొన్ని పోలింగ్ కేంద్రాలలో పది పన్నెండుకు మించి కాంగ్రెస్ గుర్తు మీద ఓట్లు వేయలేదు నెల్లూరు పౌరులు. తిక్కవరపు సుబ్బరామిరెడ్డి అభ్యర్థిత్వం పట్ల వ్యక్తమైన సానుకూలత, సదాభిప్రాయాల వల్ల ఈ మాత్రమైనా ఓట్లు వచ్చాయి కానీ, లేకుంటే ఆ సంఖ్య ఇంకా పతనమై పోయి వుండేదనడం నిజం.

ప్రజలలోనే కాదు, కార్యకర్తలలో కూడా ఇదే విధమైన ఏహ్యభావం వెల్లడైంది. సుబ్బరామిరెడ్డి గారి నుంచి కోట్లాది రూపాయలు ఎన్నికల ఖర్చు కోసం తీసుకొన్న వివేకానందరెడ్డి ఒక్క వీధిలో కూడా ఇంటింటి ప్రచారం నిర్వహించలేక పోయాడు. కనీసం కరపత్రం కూడా చేర్పించలేక పోయాడు. వందల సంఖ్యలో తెరిచిన ఎన్నికల ఆఫీసులు కార్యకర్తలు లేక వెల వెల పోయాయి. నగరంలోని చాలా పోలింగ్ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీకి ఏజంట్లు లేరు. డబ్బిస్తామన్నా ఎవరూ ముందుకు రాలేదు. దాన్ని బట్టి, వివేకా మీద కార్యకర్తలలో కూడా ఎంతటి నిరసన భావం ప్రబలి పోయిందో అర్థం చేసుకోవచ్చు.

ఆనమోళ్లను అంత అధములుగా ఎందుకు చూస్తున్నారు జనం? ప్రజల ఆమోదం ఎంత మాత్రం లేని వారి నాయకత్వాన్ని కాంగ్రెస్‌వాదులు ఎట్లా అంగీకరిస్తారు? వారు తప్పితే, జిల్లాలో కాంగ్రెస్‌కు సారధ్యం వహించే వారెవరు? అసలు ఆనమోళ్లు ఇంతగా గబ్బు పట్టడానికి కారణం ఏమిటి?

దేశం గుడిసె కూలిపోయింది

ఈ ఎన్నికల తుఫానులో కాంగ్రెస్ పార్టీ పై కప్పు లేచిపోతే, తెలుగుదేశం పార్టీ గుడిసె కూలిపోయింది. ముప్పయ్యేళ్ల చరిత్రలో ఆ పార్టీకి ఇటువంటి దుర్గతి ఎప్పుడూ లేదు. ఒక్క ఉదయగిరిలో తప్ప మరెక్కడా పార్టీ ఆనవాలు మిగలలేదు. నెల్లూరు

కొరవ 14వ పేజీలో



నెల్లూరు మండపాల వీధిలోని జైనుల దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమానికి విచ్చేసిన ఎస్పీ రమణకుమార్‌ను సన్మానిస్తున్న శాంతిలాల్‌జైన్, మణిలాల్‌జైన్.

భగవంతునికి భూమిని అనుసంధానించే మృగశిర కార్తె!

కార్తె అంటే సూర్యుడుండే నక్షత్రం అని అర్థం. అశ్వని మొదలు రేవతి వరకు నక్షత్రాలు 27. తెలుగు సంవత్సరమైన ఉగాదితో ప్రారంభమై ప్రతి పదమూడున్నర రోజులకొకసారి సూర్యుడు ఒక్కో నక్షత్రంలోకి ప్రవేశిస్తాడు. ఆయన ఏ నక్షత్రంలో వుంటే అది ఆ కార్తెవు తుంది. దీని ప్రకారం సూర్యుడు మృగ శిర నక్షత్రంలో ప్రవేశించినపుడు తొల కరి వానలు ప్రారంభం అవుతాయి. దీనిని మృగశిర కార్తె అంటారు. విశ్వ గమన క్రియలకు అధినేత భగవంతుడే. నక్షత్ర, గ్రహ రాశులతో కూడిన విశ్వాంతరాళం ఆయన కనుసన్నల్లోనే పరిభ్రమిస్తూ జీవరాశులకు అనుకూల మైన రుతువులకు కారణమవుతోంది. చైత్రం నుంచి ఆషాడం వరకు వేసవి కాలం, శ్రావణం నుంచి కార్తీకం వరకు వర్షాకాలం, మార్గశిరం నుంచి ఫాల్గు ణం వరకు చలికాలం ఏర్పడుతుం టాయి.

తొలకరి జల్లులు వర్షాకాలానికి ప్రారంభ సూచికలు. మృగశిర నక్ష త్రంతో ఈ కార్తె ఆరంభమవుతుంది. ఈ కార్తె పూనిన నాడు ఆకాశంలో మృగం తలరూపంలో మూడు నక్ష త్రాలు ఒక ఆకారంగా ఏర్పడుతాయని చెప్తారు. తొలకరితో ప్రారంభమయ్యే వర్షాకాలంలో పొలం పనులు ప్రారం భించుకొనేందుకు దైవం మృగశిరస్సు రూపంలో ఆ కాలంలో సంకేతాన్ని యిస్తాడని అంటారు. కాలానికి అతీతుడైన పరమాత్మ మాస, తిథి, కార్తె, నక్షత్ర గమనాలను నిర్దేశిస్తూ జీవరాశులకు అవసరమైన ఆహారాన్ని అందించేందుకు తగిన వాతావరణ పరిస్థితుల్ని కల్పించడం విశేషం. రుగ్వేదంలో వర్షరుతువు ప్రాధాన్య తను తెలియజేసి వుంది. తొలకరి ప్రారంభమైందనేందుకు గుర్తుగా క్రిమి కీటకాల సంచారం వుంటుంది. వర్ష గమనాన్ని సూచిస్తూ కప్పల ధ్వని వినపడడంతోపాటు, తూనీగలు ఆనం దంగా ఎగరడం కన్పిస్తుంది.



షుగర్ వ్యాధిగ్రస్తులకు సంజీవని జెరిటిన్-డి

కార్తెలన్నింటిలోనూ మృగశిర కార్తెకు చాలా ప్రాముఖ్యత వుంది. భగవంతునికి, భూమిపై లౌకిక వ్యవ హారాలకు ఈ కార్తె అనుసంధానంగా వుంటుందన్నది పెద్దలు చెప్పేమాట. వైశం పాయనుడు మృగశిర కార్తె రోజునే తన శిష్యుడైన యజ్ఞావల్కునికి తైత్తిరీయోపనిషత్తు బోధించాడని అం టారు. ఈ ఉపనిషత్తు వర్షాధిపతి అయిన వరుణదేవుని ప్రార్థనతోనే ఆరంభమవుతుంది. వర్షరుతువు ప్రారంభంలో తొలకరి జల్లులు కార ణంగా భూమిపై నుంచి వచ్చే పరి మళం జీవరాశులకు ఆనందాన్ని కల్గిస్తుంది. అందుకే శ్రీకృష్ణుడు వర్షపు జల్లుల అనంతరం ధరణి నుంచి ఉద్భవించి వ్యాపించే పరిమళాన్ని తానేనని భగవద్గీతలో చెప్పాడు. మృగశిర కార్తె నుంచి అరవై కార్తెల మధ్య వచ్చే యోగినీ ఏకాదశి, జగ న్నాధ రథయాత్ర, కుమారషష్టి, దైవ స్వత సప్తమి అత్యంత పర్వదినాలు. మండే ఎండల నుంచి స్వాంతన చేకూర్చడంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్గించే మృగశిర కార్తె రావడంతో పుడమితల్లి నూతన శోభను సంతరించుకొంటుంది.


ట్రంకురోడ్డు టాక్

తికమక పెట్టిన తొలి రౌండ్



పార్లమెంట్ ఉపఎన్నికల సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గం తొలి రౌండ్ ఫలి తాలు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలను గింగి రాలు తిప్పాయి. ఈ రౌండ్‌లో వైకాపాకు 6425 ఓట్లు రాగా, టిడిపికి 590, సిపిఎంకు 530, కాంగ్రెస్‌కు కేవలం 262 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ రౌండ్‌లోని ఈవిఎంలు బాలాజీ నగర్, ఎన్టీఆర్‌నగర్, ప్రాంతాలవి. ఇక్కడ కాం గ్రెస్‌కు కాని బోణి చివర వరకు కొనసాగడం విశేషం.

స్వంత మనుషులు మరీ...



మనుషుల గూర్చి స్వంత వారికి బాగా తెలు స్తుంది. పరాయి వారికి ఆలస్యంగా తెలుస్తుందని నెల్లూరు పార్లమెంట్ స్థానం పరిధిలోని ఉదయగిరి అసెంబ్లీ సెగ్మంట్‌లో మేకపాటి సోదరులకు వచ్చిన మెజార్టీ చూస్తే అవగతమవుతుంది. కోవూరు, కావలి, నెల్లూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో మేకపాటి రాజమోహన్‌రెడ్డికి వచ్చిన మెజార్టీలు చూసి రాజకీయ విశ్లేషకులు విస్తుపోయారు. కాని ఆయన స్వంత నియోజక వర్గం ఉదయగిరిలో ఆయన మెజార్టీ 33వేలకు పరిమితమైతే సోదరుడు చంద్ర శేఖర్‌రెడ్డి 30వేల మెజార్టీతోనే సర్దుకోపోవాల్సి వచ్చింది. స్వంత నియోజకవర్గ ప్రజలకు వారి గూర్చి బాగా తెలియడంతో ఫ్యాను గాలిలోనూ వారిని కట్టడి చేశా రని ట్రంకురోడ్డు టాక్.

కాళ్లు లాగేశాయి...



నెల్లూరు ప్రియ దర్శిని ఇంజనీరింగ్ కాలేజిలో ఉపఎన్ని కల కౌంటింగ్ సంద ర్భంగా అధికారులు, పోలీసులు, పాత్రికే యులు నానా తిప్పలు పడ్డారు. జాయింట్ కలెక్టర్ గారితో పరుగు లాంటి నడకను అందుకోలేక ఆయన సిసికి గుండెపోటు కూడా వచ్చి ఆస్పత్రిలో చేర్చాల్సి వచ్చింది. ఈ కాలేజిలో మూడు బ్లాకులున్నాయి. ఒక్కో బ్లాకులో రెండేసి నియోజక వర్గాల కౌంటింగ్ కేంద్రాలను పెట్టారు. బ్లాకుకు బ్లాకు మధ్య దూరం ఫర్లాంగు. ప్రతి రౌండు ఫలితం కోసం విపరీతమైన ఎండలో పోటీ మధ్య మీడియా మిత్రులు తిరిగి తిరిగి కాళ్ల నొప్పులు తెచ్చుకొన్నారు. ఒక దశలో కోవూరు, కావలి కౌంటింగ్ జరిగే కేంద్రాల వద్దకు పోవడం మానుకోవడంతో చివర్లోగానీ ఆ నియోజక వర్గాల మెజార్టీ ప్రసార సాధనాల ద్వారా ప్రజలకు తెలియలేదు.

ఒక్క పాట...



పాట... మాటకున్న శక్తి అపా రమని మరోసారి లోకానికి వెల్ల డయ్యింది. ఉపఎన్నికల షెడ్యూల్ వెలువడి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అరెస్ట్ అయ్యింది మొదలు సాక్షి టీవీలో పెద్దాయన... పెద్దాయన అన్న చరణంతో లోకం పోకడను ప్రస్తా విస్తూ విజువల్స్‌తో ఒక పాటను వేయనారంభించారు. ఈ పాట మనుషు లను విపరీతంగా ప్రభావితం చేసిందని ఫలితాలు వెల్లడించాయి. సాక్షిలో ప్రసారం కాకమునుపు ఈ పాట గూర్చే జనానికి తెలియదు. శరత్‌కుమార్ హీరోగా నటించిన మా దైవం పెద్దాయన తమిళ డబ్బింగ్ చిత్రంలోనిది ఈ పాట. సినిమాలో ఈ పాట వచ్చినపుడు జనం బయటకు పరుగెత్తేలా ఆ చిత్ర దర్శకుడు హరి షూట్ చేశాడు. కాని సాక్షి టీవీ బృందం ఆ పాటకు వైఎస్ఆర్ విజువల్స్ జోడించి సూపర్ హిట్ పాపులారిటీ తెచ్చింది. అన్నట్లు ఈ సినిమాకు నెల్లూరీయుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి నిర్మాతకాగా, ఈ పాటను మరో నెల్లూరీయుడు వెన్నెలకంటి వ్రాయడం విశేషం.

వెంకన్న ముందు టిఎస్ఆర్



నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన తిక్కవరపు సుబ్బరామిరెడ్డిని ఫలితం దిగ్భ్రాంతికి గురిచేసింది. కౌంటింగ్ కేంద్రం నుంచి నేరుగా ఏడుకొండల స్వామి దర్శనానికి తిరుమల వెళ్లారు. స్వామి దర్శనంతో స్వాంతన కూడడంతో విశాఖపట్నంకు తిరుగు పయనమయ్యారు. విస్మయం గొల్పిన ఫలితం గూర్చి ఎవరినీ పల్లెత్తుమాట అనని ఉత్తమ సంస్కారి సుబ్బరామిరెడ్డి.

వారఫలాలు

తేది 23-06-2012 నుండి 29-06-2012 వరకు వృషభంలో గురు, శుక్ర, కేతువులు; మిథునంలో రవి; కర్కాటకంలో బుధుడు; కన్యలో శని, కుజులు; వృశ్చికంలో రాహువు; కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

24తేది స్కంధ పంచమి.
25తేది కుమార షష్టి.
26తేది విధస్వత్సప్తమీ.
29తేది మహాలక్ష్మీ వ్రత ప్రారంభం.

శుభ ముహూర్తాలు

ఆషాఢమాసం శూన్యమాసం కావడంతో వివాహాది శుభకార్యాలకు సుముహూర్తాలు లేవు. సీమంత, అన్నప్రాసాది సామాన్య శుభకార్యాలకు సుముహూర్తాలున్నాయి.

జూన్ తిథులు

ఆషాడ శుద్ధ

23	శని	చవితి	రా 12.04	గం.ల.వ
24	ఆది	పంచమి	రా 11.46	గం.ల.వ
25	సోమ	షష్టి	రా 10.59	గం.ల.వ
26	మంగళ	సప్తమి	రా 09.46	గం.ల.వ
27	బుధ	అష్టమి	రా 08.04	గం.ల.వ
28	గురు	నవమి	సా 05.57	గం.ల.వ
29	శుక్ర	దశమి	ప 03.27	గం.ల.వ

అక్కరాజు బాలసుబ్రహ్మణ్యం
7/34, దొడ్ల సుబ్బారెడ్డి నగర్, నవలాకులతోట, నెల్లూరు – 2. సెల్: 95819 76599.

మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పా

పనులన్నీ మందకొడిగా సాగుతాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో అధికారుల బెడద వుంటుంది. ఆర్థికపరమైన నూతన ఆలోచనలను వాయిదా వేయడం మంచిది. స్థిరాస్తి విషయాలలో పితృవర్గాలతో వైరం, కుటుంబ సమస్యలు వుంటాయి. వ్యవసాయదారులు ఆర్థిక విషయాలలో నిర్ణయాలు ఆలోచించి తీసుకోవాలి. రాజకీయ నాయకులలో నిరాశ, క్రింది వర్గాల ఒత్తిడి అధికంగా వుంటుంది.

వృషభం
కృత్తిక 2,3,4 పా, రోహిణి, మృగశిర 1,2 పా

పనులలో చీకాకులు, వాయిదాలతో వృధా కాలయాపన వుంటుంది. అన్ని రంగాల వారు సంయమనం పాటించాలి. కుటుంబ విషయాలలో భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు, రాబడికన్నా ఖర్చులధికంగా వుంటాయి. కళా, క్రీడా రంగాలలోని వారికి కీర్తిప్రతిష్టలు తగ్గి, విమర్శ లెదుర్కోవాల్సి వస్తుంది. రాజకీయాలలోని వారు కొన్ని విమర్శలెదుర్కొన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారు.

మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్రపునర్వసు,1,2,3 పా

తలపెట్టిన పనులు శుభాశుభమిశ్రమంగా వుంటాయి. అధిక ఖర్చులుంటాయి. వృత్తి, వ్యాపార రంగాలలోని వారికి ఆర్థిక మార్పులుంటాయి. ఉద్యోగులకు పైఅధికారుల సహకారం, బదలీలు వుంటాయి. విద్యార్థులకు ఆటంకాలేర్పడతాయి. వ్యవసాయ రంగంలోని వారికి ఆర్థికంగా కొంత రాణింపు వుంటుంది. రాజకీయ నాయకులకు విధాన లోపంచే కొంత నిరాసక్తత వుంటుంది.

కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

చేసే అన్ని కార్యక్రమాలలోనూ మార్పులు చోటు చేసుకొంటాయి. ఆర్థికంగా లోటు కనబడుతుంది. మనస్సు ప్రశాంతత లోపిస్తుంది. ముఖ్య కార్యాలు వాయిదా పడటం జరుగుతుంది. స్థిరాస్తి విషయాలందు బంధువుల సహకారంతో పరిష్కారమవుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభించవు. రాజకీయ రంగంలోని వారు భవిష్యత్తుకై మంచి ఆలోచనలు చేస్తారు. మిమ్మల్ని విమర్శించేవారు అధికమౌతారు.

సింహం
మఖ, పుబ్బ ఉత్తర 1 పా

అధిక ఒత్తిడి, కుటుంబ కలహాలు తద్వారా వచ్చే నష్టాలున్నాయి. ఋణ సమస్యలు కొంతవరకు తీరుతాయి. ఉద్యోగులు బదలీలకై చేసే ప్రయత్నాల్లో పై వర్గాలలో కాని, ఇతరత్రా అంతర్గత శత్రువులుంటారని గ్రహించాలి. విద్యార్థులు అనవసర విషయాలలో తల దూర్చరాదు. కళా, క్రీడా రంగాలలోనివారు సమయస్ఫూర్తికి ప్రాధాన్యత నివ్వాలి. రాజకీయాలలోని వారికి సామాన్యంగా వుంటుంది.

కన్య
ఉత్తర 2,3,4పా, హస్త, చిత్తా 1, 2 పా

ముఖ్యమైన పనులలో తమ అంచనాలు తారుమారవుతాయి. ఆర్థికంగా సామాన్యంగా వుంటుంది. ఋణదాతల ఒత్తిడి పెరుగుతుంది. వ్యవసాయ రంగంలోని వారికి ఆదాయం స్థిరంగా వుంటుంది. కళా, క్రీడా రంగాలలోని వారికి శరీరశ్రమ, వృధా ప్రయాణాలున్నప్పటికీ అనుకోని సౌకర్యాలు కలుగుతాయి. రాజకీయాలలోని వారికి వివాదాలు సమసిపోయి రాజకీయ స్థిరత్వమేర్పడుతుంది.

తుల
చిత్తా 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా

తలపెట్టిన అన్ని పనులు రాజీ యత్నాలతోనే నెరవేరుతాయి. ఉద్యోగ, వ్యాపార రంగాలలోని వారికి గతంలోవలె వుంటుంది. ఉద్యోగులకు బదలీలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ కలసిరాదు. వ్యవసాయ రంగంలోని వారికి ఆర్థిక నష్టాలుంటాయి. రాజకీయ నాయకులు వ్యతిరేక రోజులని గ్రహించాలి. సందర్భానుసారం వ్యవహారాలు నడిపి, నూతన ప్రయత్నాలు చేయవలసి వుంటుంది.

వృశ్చికం
విశాఖ 4 పా, అనూరాధ, జేష్ఠ

అన్ని పనులు సానుకూలమై ఆర్థికంగా పుంజుకుంటారు. ఇతరులతో శత్రుత్వాలు సమసిపోతాయి. వృత్తి, వ్యాపార రంగాలలోని వారు ఆర్థిక లావాదేవీలలో జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులకు బాగుంటుంది. వ్యవసాయ చేసే వారికి ప్రోత్సాహకర వాతావరణం వుంటుంది. రాజకీయాలలోని వారు ఈ వారం శుభవార్తా శ్రవణం వింటారు. ప్రత్యర్థుల ఒత్తిడి పెరిగినా, మృదువాక్కులతో అదుపు చేస్తారు.

ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

పనులు పూర్తికాక నిరాసక్తత, మానసిక ఒత్తిడి కలుగుతుంది. అన్నిరంగాలలోని వారు అప్రమత్తంగా వ్యవహరించాలి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక శాంతిని కలుగుజేస్తాయి. వృత్తి, వ్యాపారాలలోని వారికి ఆర్థిక లావాదేవీలు అనుకూలిస్తాయి. వ్యవసాయ రంగంలోని వారికి ఆర్థికంగా బాగున్నప్పటికీ పంటల విషయంలో జాగ్రత్త వహించాలి. రాజకీయాలలోని వారికి ఆర్థిక సమస్యలు పరిష్కారమౌతాయి.

మకరం
ఉత్తరాషాఢ 2, 3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

అన్ని పనులు సానుకూలంగా పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలలోని వారు మంచి ఫలితాలు పొందుతారు. ఉద్యోగులకు రోజులు బాగుండకున్నా బదలీల విషయంలో అనుకూలత సాధిస్తారు. వ్యవసాయ రంగంలోని వారికి స్వల్ప మార్పులు వున్నా, పనులన్నీ పూర్తవుతాయి. రాజకీయాలలోని వారికి కష్టమైన రోజులు. నీచులను దగ్గరకు రానివ్వవద్దు. రాబోయే కాలం ఆశాజనకంగా వుంటుంది.

కుంభం
ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వ భాద్ర 1,2,3 పా

ఈ రాశి వారికి చాలా పరీక్షా సమయం. వృత్తి, వ్యాపారాలలోని వారికి ఆర్థిక ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు బదలీలపై భయం ఆవహిస్తుంది. కుటుంబంలో సమస్యలు, విరోధాలు తగ్గుతాయి. విద్యార్థులు నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. రాజకీయాలలోని వారు విమర్శలకు లోనుగాకుండా జాగ్రత్త పడాలి. నిందలు తప్పవు. కీర్తిప్రతిష్టలు కాపాడుకోవలసి వుంది.

మీనం
పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

చేసే పనులలో మీద శ్రద్ధ లేక వాయిదాపడుట, అనవసర కలహాలు మనస్సుకు బాధ కలిగిస్తాయి. వృత్తి, వ్యాపార రంగాలలో ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా వుంటాయి. ఉద్యోగులు బదలీలకై పంతాలు, ఆర్భాటాలకు వెళ్లవద్దు. వ్యవసాయ రంగంలోని వారికి రాబోయే రోజులు బాగుంటాయి. రాజకీయాలలోని వారికి అననుకూలం. అనవసర కలహాలు, ఆర్థిక నష్టాలు వుంటాయి.

పృథ్వి ఆయువుకు వృక్షాలే సంరక్షకులు!

వాస్తు సందేహాలు సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె. నగర్ పోస్టు, నెల్లూరు-4.
ఫోన్: 2322345, సెల్: 9490125878.

డాక్టర్ మిత్ర, బెంగుళూరు

** విశ్వామిత్ర వాస్తు అధ్యాయం రెండులో భూమికి, వృక్షాలకు గల అనుబంధాన్ని చెప్పారా?*

విశ్వగోళాన్ని సంరక్షించే బాధ్యతను బ్రహ్మ వనదేవతలకు అప్పజెప్పాడట. వృక్షాలు వనదేవతలని ఈ అధ్యాయంలో చెప్పారు. ఎప్పుడు వృక్షాలు నశిస్తాయో అప్పుడు భూమి అంత్యకాలం ప్రాప్తిస్తుందన్నది శ్లోకార్థం.

కె.టి.పిళ్లై, చెన్నై

** నిర్మాణం పూర్తి అయ్యాక వాస్తు దోషాలు గమనించాము. ఇప్పుడేం చేయాలి?*

ఇలా చెప్పడం చాలా మందికి ఫ్యాషనై పోయింది. మీ గృహంలో నైరుతి, వాయువ్య దోషలెక్కువ ఉన్నాయి కాబట్టి 'లక్ష్మీ గణపతి' యంత్ర ప్రతిష్ట చేశాక పరిస్థితి మారకపోతే వాస్తు దిద్దుబాట్లు తప్పనిసరి.

పి.సూర్యంరెడ్డి, కావలి

** తూర్పు గృహానికి పశ్చిమంలో మెట్లు పెట్టవచ్చా?*

పెట్టకూడదు. దిశావేధ కలిగి యజమాని ఆర్థిక, ఆరోగ్యాల్ని కోల్పోతాడు.

జి.వి.కె, చెన్నై

** ముగ్గురు అబ్బాయిలున్న ఇంట్లో నన్ని చ్చారు. మామగారికి అక్కాచెల్లెళ్లు కూడా లేరు.*

ప్లాటులో వాయువ్య దోషాలున్నాయి. అందువల్లే మీ అత్తమామలు అట్లా దుష్టంగా ప్రవర్తిస్తున్నారు. ఇంట్లో ఆడపిల్లలు లేని వ్యక్తుల మనస్తత్వం ఆధిపత్య ధోరణిలో ఉంటుంది. అందువల్లే ఆడపిల్లలు లేనివాళ్లకు కన్యనివ్వడానికి అందరూ జంకుతున్నారు.

వై.పూర్ణచంద్రరావు, పెనుగొండ

** తూర్పు ఇల్లు. పై డాబా పశ్చిమ వైపు ఉంది. ఇట్లా ఉండవచ్చా?*

రాజవీధి వైపే నిర్మాణాలన్నీ కొనసాగాలి. అట్లా కాకపోతే 'దిశాభ్రష్టత' కలిగి స్త్రీలు సమస్యల పాలవుతారు.

ఎం.శాంభవి, ఉదయగిరి

** గ్రహదోషాలకూ, గృహదోషాలకూ భేదం చెప్పండి?*

గ్రహదోషాలు వ్యక్తిగతం, గృహదోషాలు కుటుంబసభ్యులందర్నీ పీడిస్తాయి.

ఎన్.శిరీషరెడ్డి, బెంగుళూరు

** మనిషి మంచివాడే. ఏ క్షణంలో కోపం వస్తుందో తెలియదు. పరిష్కారం చెప్పండి?*

చంద్ర, కుజస్థానాల ప్రభావం ఇలాగే ఉంటుంది. సుదర్శన యంత్ర ప్రతిష్ట, సంబంధిత రత్న ధారణ వారిని మారుస్తాయి. మారకపోతే సైకియాట్రిస్ట్ వద్ద కౌన్సిలింగ్ తీసుకోవడం మంచిది.

జి.రాఘవయ్య, కలువాయి

** నైరుతిలో పశువుల శాల ఉంది. సలహా ఇవ్వండి.*

నైరుతి(రాక్షసస్థానం) పశువులకు మంచిది కాదు. పాల ఉత్పత్తికి, వాటి ఆరోగ్యానికి వాయువ్యానికి శాలను మార్చడంతోబాటు సంబంధిత యంత్ర ప్రతిష్ట దేవుడి గదిలో చేయండి.

వై.హనుమప్ప, ముదిగుబ్బ

** రాశులు చూసి మరీ వివాహం చేశాను. అయినా ఇద్దరి మధ్య అన్యోన్యత లేదు.*

తెల్లటమ్మాయి కోసం వెదికి వెదికి చేస్తే చివరికి జీన్స్ ప్రభావం వల్ల నల్లటి పిల్లవాడు పుట్టినట్లు. ఎవరికైనా కర్మను అనుభవించక, విధికి తలవంచక తప్పదు. అయితే పరిష్కారాలు పంపిస్తాను.

ఎన్.సంజీవరావు, బొంబాయి

** ఎలాగైనా మిమ్మల్ని తీసుకెళ్లి గృహవాస్తును సరిచేసుకోవాలి. కోణాలు, వేధలు, భ్రష్టతలు మాకు అర్థం కావడం లేదు.*

ముంబై అంధేరీలో డాక్టర్ ముంజేకర్ నాడియా ఉంటారు. వారు నాకు మిత్రులే. నా మాటగా చెప్పండి. వారు పరిష్కరిస్తారు.

డి.అనుపమ, బెంగుళూరు

** భార్యాభర్తల అన్యోన్యతకు ఏ యంత్రం, ఏ రాయి వేసుకోవాలి?*

ఒకరినొకరు అర్థంచేసుకోవడం. మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా చేసుకొని, లక్ష్మీకృత వాస్తు యంత్ర ప్రతిష్ట, మీ జన్మ నక్షత్రాల్ని బట్టి నవరత్నధారణ చేయడం మంచిది!

ఆర్టీసి మెయిన్ బస్టాండ్‌లో కనీస వసతుల కరవు!

నెల్లూరు ఆర్టీసి మెయిన్ బస్టాండ్‌లో పలు సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. విశ్రాంతి గదులు లేవు. క్యాంటిన్‌లో భోజనం సరిగ్గా ఉండదు. మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి. బస్టాండ్‌లోని అన్ని స్టాళ్లలో వస్తువులు రెట్టింపు రేట్లకు అమ్ముతున్నా పట్టించుకొనేవారు లేరు.

విక్రమ సింహపురి రీజియన్ కేంద్ర కార్యాలయంగా పేరు గడించిన నెల్లూరు ప్రధాన ఆర్టీసి బస్టాండ్‌లో కనీస వసతులు లేక ప్రయాణీకులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. తాగునీరు దగ్గర నుంచి ప్రయాణీకులు కూర్చునే సీట్ల వరకు సమస్యలు నెలకొని వున్నాయి. ఈ బస్టాండ్‌లో రీజినల్ మేనేజర్ నుంచి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ల వరకు నిత్యం తిరుగుతుంటారు. అయితేవారు ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోరు. నెల్లూరు–1, నెల్లూరు–2 డిపోలకు సంబంధించి నిత్యం బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇవే కాకుండా చెన్నై, కర్నాటక రాష్ట్రాలతో పాటు, వివిధ జిల్లాల నుంచి బస్సులు వస్తుంటాయి.

ప్రయాణీకుల రద్దీతో వుండే ఈ బస్టాండ్‌లో కనీస సదుపాయాలు కల్పించాల్సి వుండగా, ఆర్టీసి అధికారులు మాత్రం వీటిపై దృష్టి సారించడం లేదు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల కోసం విశ్రాంతి గదిని ఏర్పాటు చేశారు. అయితే యిందులో ప్రయాణీకులకు బదులు బయటవ్యక్తులు, సిబ్బంది ఎక్కువగా వుంటున్నారు. ప్రయాణీకుల కోసం ఏర్పాటు చేయబడిన టివీలు సైతం సక్రమంగా పని చేయని పరిస్థితి. క్యాంటిన్‌లో అధిక ధరలు వసూలు చేస్తూ నాసి రకమైన భోజనం, ఆహార పదార్థాలు అందిస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో వున్న స్టాల్స్‌లో అన్నిరకాల వస్తువులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా విక్రయిస్తున్నారు. వాటర్ ప్యాకెట్ బయట రూపాయి వుంటే బస్టాండ్‌లో రెండు రూపాయలుగా అమ్ముతున్నారు. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. అన్ని స్టాల్స్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగిస్తున్నారు. ఎమ్మార్పీ ధర కంటే అధికంగా వస్తువులను విక్రయిస్తున్న విషయంపై అనేక మంది ప్రయాణీకులు రీజినల్ మేనేజర్ నుంచి క్రిందిస్థాయి అధికారులందరికి ఫిర్యాదు చేశారు. అయినా కూడా వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇకపోతే మహిళా ప్రయాణీకుల మరుగుదొడ్లు చాలా దుర్భరంగా వున్నాయి. తలుపులు, కిటికీలు తెరిచి వుంటున్నాయి. నీటిని కూడా సక్రమంగా సరఫరా చేయడం లేదు. వీటిని ఉపయోగించుకొనేందుకు కొంతరుసుం ప్రైవేట్ సిబ్బంది వసూలు చేస్తుంటారు. మరుగుదొడ్లు, స్టాల్స్, క్యాంటిన్ వద్ద ప్రతిరోజు ప్రయాణీకులు, నిర్వాహకులకు వాగ్వివాదం చోటు చేసుకుంటుంది.

బస్టాండ్ ప్రాంగణం పరిశుభ్రంగా వుంచేందుకు సిబ్బంది వున్నప్పటికి మురికి కంపు కొడుతుంటుంది. బహిరంగంగానే ప్రాంగణంలో పురుషులు మూత్ర విసర్జన చేస్తుంటారు. దీంతో ఆ దారిన నడిచి వెళ్లాలంటేనే ముక్కు మూసుకోవాల్సి వస్తుంది. కోట్ల రూపాయలు ఆదాయం సమకూర్చిపెడుతున్న ఆర్టీసిని అక్కడ అధికారులు చాలా చిన్న చూపు చూస్తున్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చినవారు బస్టాండ్ ఇలా వుందేమిటని అధికారులను విమర్శిస్తున్నారు. మంత్రులు, ఆర్టీసి ఎండి బస్టాండ్ తనిఖీ చేసేందుకు వచ్చిన సమయంలో మాత్రమే ప్రాంగణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరుస్తుంటారు. మిగిలిన రోజుల్లో అసలు స్పందించరు.



దుర్గంధభరితంగా ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణం.

వివిధ ప్రాంతాలకు పనుల కోసం, ఉద్యోగం నిమిత్తం వెళ్లేవారు తమ వాహనాలను బస్టాండ్ ప్రాంగణంలో వున్న పార్కింగ్‌లో వుంచి వెళతారు. ఈ సౌకర్యం కూడా సక్రమంగా లేదు. వాహనాలు ఎండ, వానల్లో తడవకుండా రేకులషెడ్ కూడా లేదు. అంతేకాకుండా ద్విచక్ర వాహనాల్లోని పెట్రోల్ కూడా తీసేస్తున్నారన్న ఆరోపణలు వున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసి వున్నతాధికారుల స్పందించి ప్రయాణీకులకు కనీస సదుపాయాలు కల్పించడంతోపాటు, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా వుంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

పరారీలో బినామీలు

మద్యం షాపుల బినామీల కోసం ఎసిబి గాలింపు!

జిల్లాలోని కావలి, గూడూరు, నెల్లూరు, కోవూరు ప్రాంతాల్లో 18 మద్యం షాపులు బినామీ పేర్లతో నిర్వహిస్తున్న చప్పిడి సుధాకర్‌రెడ్డిని ఎసిబి అరెస్ట్ చేసింది. దీంతో బినామీ వీరులు జిల్లాను విడిచి పారిపోయారు. హైకోర్టులో బెయిల్ కోసం ప్రయత్నాలు చేసుకొంటున్నారు.

బినామీ పేర్లతో మద్యం షాపులను నిర్వహిస్తున్న మరికొందరి కోసం అవినీతి నిరోధక శాఖ అధికారులు గాలింపు ముమ్మరం చేశారు. దాదాపు ఆరు నెలల నుంచి మద్యం బినామీలపై విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ ప్రారంభించిన ఎసిబి అధికారులు జిల్లాలో తొలిదశలో ముగ్గురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మద్యం వ్యాపారులు కాగా, మరొకరు ఎక్సైజ్ ఎస్ఐ ఉన్నారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాల్సి ఉన్నా అధిక ధరలకు విక్రయించే వారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖాధికారులకు తెలిసినా పట్టించుకునేవారు కాదు.

అర్థరాత్రి వరకు మద్యం షాపులు, బార్లు తెరచి ఉన్నా సంబంధిత పోలీసు స్టేషన్ల ఎస్ఐలు చూసీచూడనట్లు వ్యవహరించే వారు. మద్యం షాపుల నిర్వాహకుల నుంచి ప్రతినెల ఎక్సైజ్, పోలీసు శాఖలకు ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం మామూళ్లు అందించేవారు. మద్యం షాపులను బినామీ పేర్లతో దక్కించుకున్న విషయం ఎసిబి విచారణలో బహిర్గతం కావడంతో సంబంధిత శాఖ అధికారుల్లో ఆందోళన మొదలైంది. రెండవ విడత మద్యం షాపుల టెండర్లు, దరఖాస్తులపై దృష్టి సారించడంతో తెల్లరేషన్ కార్డులు కలిగిన వారి పేర్లతో మద్యం దుకాణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. దరఖాస్తుల్లో పొందుపరచిన చిరునామాకు, దుకాణం ఏర్పాటుచేసిన ప్రాంతానికి చాలా వ్యత్యాసం ఉంది.

ఎసిబి దాడుల నేపథ్యంలో కొద్ది రోజులపాటు మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలు అమలు చేశారు. ఆ తర్వాత మళ్లీ బెల్టు షాపులను మరింత ప్రోత్సహించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మూడవ విడత ఎసిబి విచారణ మరింత ముమ్మరం చేసి బినామీదారులను అరెస్టు చేసింది. జిల్లాలోని కావలి, గూడూరు, నెల్లూరు, కోవూరు ప్రాంతాల్లో 18 మద్యం షాపులను బినామీ పేర్లతో నిర్వహిస్తున్న చప్పిడి సుధాకర్‌రెడ్డిని అరెస్టు చేశారు. ఎసిబి అరెస్టులకు భయపడి పరారీలో ఉన్న మిగిలిన బినామీదారుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గాలిస్తున్నారు. మొత్తం బినామీలను అరెస్టు చేసిన తర్వాత పోలీసు – ఎక్సైజ్ శాఖలపై దృష్టి సారించనున్నట్లు తెలిసినంది.

మద్యం షాపు యజమానుల నుంచి మామూళ్లు అందుకొన్న వారి జాబితా ఇప్పటికే ఎసిబి సేకరించింది. ఎసిబి విచారణను ఎదుర్కోలేక బినామీలు ముందస్తు బెయిల్ కోసం రాష్ట్ర రాజధానిలో ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఎసిబి అరెస్టు చేస్తే ఆరు నెలల వరకు బెయిల్ దొరకదన్న భయంతో హైకోర్టు ద్వారా బెయిల్ పొందాలని ప్రయత్నిస్తున్నారు. బినామీలు పత్తా లేకుండా పోవడంతో వారు నిర్వహించే షాపులకు మద్యం సరఫరాను నిలిపివేశారు. మద్యం షాపు లైసెన్సుదారుడు, షాపు నిర్వహిస్తున్న బినామీలు అజ్ఞాతం నుంచి బయటకు వస్తేనే మద్యం సరఫరా చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే పలు దుకాణాలు మద్యంలేక మూతపడి ఉన్నాయి. కోట్ల రూపాయలు లైసెన్సు ఫీజుగా చెల్లించి దుకాణాలు దక్కించుకున్న వారు అధిక లాభాలు గడించారు. జిల్లాలో బినామీల పేరిట దుకాణాలు పొందేందుకు సహకారం అందించిన వారిని సైతం ఎసిబి అరెస్టు చేసే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. మరికొద్ది రోజుల్లో మరికొందరు అరెస్టు అయ్యే అవకాశం ఉంది.



విమర్శలు పట్టించుకోను

నా గూర్చి చెప్పాల్సినంత వ్యక్తిగత జీవితం నాకేమీ లేదంటుంది సోనాక్షి సిన్హా. దబాంగ్‌తో తొలి విజయం అందుకొన్న ఈ భామకు తాజాగా విడుదలైన రౌడీ రాథోడ్ కూడా మంచి పేరు తెచ్చిపెట్టింది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఆమెను ఇతరులు మీ గూర్చి చేసే వ్యాఖ్యలు పట్టించుకొంటారా అంటే; ఇది గ్లామర్ ప్రపంచం. ఇక్కడ ఒకరి గురించి ఒకరు మాట్లాడుకోవడం, చెవులు కొరుక్కోవడం సహజం. వారి మాటల్నీ, విమర్శల్నీ మనసులో పెట్టుకొని ఎక్కువగా ఆలోచించడం నాకు నచ్చదు. పని చేసేటప్పుడు ఆలోచించకూడదు. ప్రశాంతమైన మనస్సుతోనే ఏదైనా చేయాలి. ఉదయాన్నే లేచి చక్కగా రెడీ అయ్యిపోతానంటుందీ భామ.

దీపికాకు రెండు వరాలు

నాకు ఒకటి కాదు రెండు వరాలు దక్కాయంటుంది బాలీవుడ్ హీరోయిన్ దీపికా పడుకొణే. ఈ విషయాన్ని వివరిస్తూ నేను రజనీకాంత్ సరసన కొచ్చడయాన్‌లో నటిస్తున్నాను. అదేవిధంగా అమితాబ్‌బచ్చన్‌తో 'ఆకర్షణ్'లో నటించడం. ఆకర్షణ్‌లో ఆయన నా తండ్రి పాత్రలో నటించారు. నటిగా నాకు ఇది ఎంతో చక్కటి అనుభవాన్నిచ్చింది. నటులకు వయసు వ్యత్యాసం ఉండడం సమస్య కాదు. నేను, రజనీకాంత్ కొచ్చడయాన్‌లో ప్రేక్షకుల్ని మెప్పించగలమనే నమ్మకం ఉంది. మా నటన ప్రేక్షకులకు నచ్చితే చాలు. వేరే సమస్య ఏదీ లేదు. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాపై అంచనాలున్నాయి. సాంకేతికంగా ఉన్నత పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. షూటింగ్ వాతావరణం కూడా ఎంతో కొత్తగా ఉందంది దీపికా.



గాయని గుర్తింపు వద్దు!



పరిశ్రమకు నటించడానికే వచ్చాను. పాటలు పాడడానికి కాదు. ఏదో రెండు, మూడు పాటలు పాడినంత మాత్రాన నేను గాయనిలా మారిపోతానా అని ప్రశ్నిస్తోంది మమతా మోహన్‌దాస్. రాఖీ సినిమాలో 'రాఖీ రాఖీ' పాటకోసం తొలిసారి గొంతు విప్పింది మమతా. ఆ తర్వాత 'శంకర్‌దాదా జిందాబాద్'లో ఆకలేస్తే అన్నం పెడతా పాటపాడి హుషారెత్తించింది. మళయాళంలోనూ కొన్ని గీతాలు ఆలపించింది. గాయనిగా మళ్లీ ఎప్పుడు బిజీ అవుతారు అని అడిగితే నన్ను గాయనిగా చూడొద్దు. ఆ గుర్తింపు నాకొద్దు. నా పేరు గుర్తుకు రాగానే మంచి నటి అనుకొంటే చాలు. ఏదో సరదాగా కొన్ని పాటలు పాడానంతే. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ నాకు మంచి మిత్రుడు. అతని కోరికపై తెలుగు సినిమాలో పాటలు పాడానంటుంది మమత.

హారర్ చిత్రంలో ప్రియమణి



జాతీయస్థాయిలో ఉత్తమ నటి అవార్డు పొందినా ప్రియమణి ఎటువంటి పట్టింపులు లేకుండా బికినీ వేసుకొని సందడి చేసింది. కొన్నాళ్లుగా ఆమె తెలుగులో కనిపించడం లేదు. క్షేత్రం తర్వాత ఆమె ఒక్క తెలుగు చిత్రంలోనూ నటించలేదు. ఇప్పుడు ఓ హారర్ సినిమాతో మళ్లీ టాలీవుడ్ తెరపైకి వచ్చేందుకు సిద్ధమవు తోంది. పొన్‌కుమరన్ అనే దర్శకుడు 'చారులత' అనే చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. తెలుగు, తమిళ, మళయాళ భాషల్లో ఒకేసారి విడుదల చేసే విధంగా ప్లాన్ చేశాడు. ఇందులో ప్రియమణి కథానాయిక, స్కంద కథానాయకుడు. చారులత సినిమా థాయ్ భాషలో రూపొందిన 'ఎలోన్' అనే సినిమా ఆధారంగా రూపొందుతున్నట్లు తెలిసింది.

కోటి రూపాయల కథానాయిక




ఏ మాయ చేసావె చిత్రంతో తెలుగు తెరపైకి అడుగుపెట్టిన కథానాయిక సమంత. తొలి చిత్రంతోనే పరిశ్రమ దృష్టి ఆకర్షించింది. వరుస అవకాశాలు అంది పుచ్చుకొంది. ఈమె నటించిన ప్రతి సినిమా విజయం అందుకోవడంతో ఈ ముద్దుగుమ్మ చేతిలో ప్రస్తుతం ఎనిమిది చిత్రాలున్నాయి. దీంతో ఈమె పారితోషికం తెలుగులో కోటి రూపాయలు దాటేసింది. తమిళంలో మాత్రం ఈమెకు ఆదరణ అంతంతమాత్రంగానే ఉంది. దీంతో అక్కడ పారితోషికంలో రిబేటు ఇస్తుందట.

అల్లు శిరీష్ సరసన యామి!



హీరో అల్లు అర్జున్ తమ్ముడు అల్లు శిరీష్ హీరోగా నటుడు ప్రకాష్‌రాజ్ నిర్మాతగా ఓ చిత్రాన్ని తీస్తున్నాడు. ఈ చిత్రానికి రాధా మోహన్ దర్శకుడు. గౌరవం పేరిట తెలుగు, తమిళంలో రూపొందే ఈ చిత్రంలో యామిగౌతమ్ హీరోయిన్. ఈమె గతంలో తెలుగులో 'నువ్విలా', హిందీలో విక్కీడోనర్ చిత్రాల్లో నటించింది. ఈ సినిమాలో నటించను శిరీష్ ముంబై వెళ్లి నటనలో శిక్షణ పొందాడు.

యువ హీరోలకు ప్రోత్సాహం!



విలక్షణ నటుడు సాయికుమార్ తనయుడు ఆది హీరోగా నటించిన ప్రేమకావాలి, లవ్‌లీ చిత్రాలు విజయవంతం కావడంతో పరిశ్రమలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. సుకుమారుడు షూటింగ్ గ్యాప్‌లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో యువ కథానాయకుల సందడి ఎక్కువగా కనిపిస్తోంది. పోటీ ఎక్కువగా ఉందనిపిస్తోందా అని అడిగితే జవాబుగా పోటీ ఉంది కానీ, అది చాలా ఆరోగ్యకరంగా ఉంది. పరిశ్రమలో ఏ ఇద్దరు కథానాయకులు కూడా ఒకే తరహా కథల్ని చేయడం లేదు. ఎవరిశైలిలో వాళ్లు వెళ్తున్నారు. దీంతో ఎవ్వరికి ఎవ్వరూ పోటీ కాదు అన్నట్లు ఉంది వాతావరణం. అలాగే ఖాళీ లేకుండా అందరూ వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఇది ఎంతో ప్రోత్సాహకరంగా ఉందన్నాడు ఆది.

హిందీలో లక్ష్మీనరసింహ!

హిందీ నిర్మాతలు తెలుగులో హిట్ అయిన చిత్రాలపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. దీనివల్లే ఈ రెండు మూడేళ్లలో పలు తెలుగు చిత్రాలు హిందీలో రీమేక్ అయ్యాయి. బాలకృష్ణ హీరోగా గతంలో రూపొందించిన లక్ష్మీనరసింహ చిత్రాన్ని హిందీలో రీమేక్ చేయను సంజయ్‌దత్ రెండు కోట్లు చెల్లించి హక్కులు కొన్నారు. వాస్తవానికి లక్ష్మీనరసింహ తమిళంలో తయారైన 'స్వామి' చిత్రానికి రీమేక్. ఈ చిత్రంలో హీరో అవినీతిపరుడైన పోలీస్ అధికారి కావడం, దానికో సహేతుకమైన కారణం ఉండడం వంటి అంశాలు తనను బాగా ఆకట్టుకొన్నాయంటున్నారు సంజయ్‌దత్. ఈ హిందీ చిత్రానికి 'కొలవెరి ఢీ'తో ప్రాచుర్యం పొందిన అనిరుధ్ స్వరాలు సమకూరుస్తారు.

● మండపాలవీధిలో ని

జైనమందిరంలో సందడి!

నూతన విగ్రహ ప్రతిష్టామహోత్సవాలు



విగ్రహాలకు పూజలు చేస్తున్న జైనులు.

శ్రీ జైన్ శ్వేతాంబర్ మూర్తీ పూజక్ సంఘ్ ఆధ్వర్యంలో మండ పాల వీధిలోగల ఆలయంలో భగవాన్ సుమతీనాథ్ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగాయి. జూన్ నెల 14వ తేది నుంచి ప్రారంభమైన ఈ వేడుకలు 22వ తేదీ వరకు అట్టహాసంగా జరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే జైనుల కోసం రైల్వేస్టేషన్‌కు సమీపంలో మన్లర్ గార్డెన్స్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. కొన్ని వందల మంది ఆశీనులయ్యేలా దీనిని భారీ సెట్టింగులు, విద్యుత్ దీపాల అలంకరణతో తీర్చిదిద్దారు. జైన్ మతాచార్యులు శ్రీ విజయ రాజ్‌యష్ సురీశ్వర్ జీ, విజయ రవీంద్ర సురీశ్వర్ జీలు విచ్చేసి ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహిం చారు. రాజస్థాన్‌లో ప్రత్యేకంగా తయారుచేసిన సుమతీనాథ్ విగ్రహాన్ని చ్యవన్ కళ్యాణక్, జన్మ కళ్యాణక్, దీక్షా కళ్యాణక్, జ్ఞాన్ కళ్యాణక్, నిర్వాణ కళ్యాణక్ అనే ఐదు రకాల పూజలు నిర్వహించి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా నగరంలో గుర్రాలు, ఏను గులతో భారీ ఊరేగింపు జరిపారు. జైన్ మతస్తుల సాంప్రదాయబద్ధ మైన ప్రదర్శనలు, భజనలతో నగరంలో కోలాహలం నెలకొనింది.

ఉద్యోగుల బదలీలు

● ప్రభుత్వం గ్రీన్‌సిగల్

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ఉద్యోగుల బదలీలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల మొదటి వారంలోనే బదలీలు జరగాల్సి ఉండగా ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం బదలీ లకు శ్రీకారం చుట్టారు. విద్యాశాఖ, పంచాయితీరాజ్ శాఖ, అటవీ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలలో ప్రస్తుతం బదలీల కౌన్సిలింగ్ జరు పుతున్నారు. కోరిన ప్రాంతానికి బదలీ చేయించుకునేందుకు అధికార పార్టీ నేతల చుట్టూ తిరుగుతున్నారు. బదలీల కౌన్సిలింగ్ పేరుతో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల సమస్యలను పట్టించుకొనే వారు లేకుండాపోయారు.

● సంక్షేమ శాఖల

రుణ ప్రణాళికకు కసరత్తు

జిల్లాలో వివిధ సంక్షేమ శాఖలు 2012 – 13 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి రుణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమ గ్నమై ఉన్నాయి. ఎస్సీ కార్పొరేషన్, ఐటిడిఏ, డిఆర్‌డిఏ, వికలాంగుల సంక్షేమ శాఖ, బిసి కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, స్త్రీ శిశు సం క్షేమ శాఖలు ప్రతి సంవత్సరం రుణ ప్రణాళికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపుతుంటాయి. రుణ ప్రణాళికపై రాష్ట్ర స్థాయిలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించిన అనంతరం జిల్లాస్థా యిలో బ్యాంకర్ల సమావేశం జరుపుతారు. ఈ ప్రక్రియ ముగిసేందుకు దాదాపు మూడు నెలల వ్యవధి పడుతుంది.



కలక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వికలాంగులు.

వికలాంగుల ధర్నా!

ప్రభుత్వాలు వివక్షత చూపుతున్నాయని విమర్శ

ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిం చాలంటూ వికలాంగుల సంక్షేమ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేది జిల్లా కలక్టరేట్ ఎదుట వికలాంగులు ధర్నా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల పట్ల వివక్షత చూపుతూ సం క్షేమపథకాల అమల్లో నిర్లక్ష్యం చేస్తున్నాయని ధర్నాలో పాల్గొన్న నేతలు ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రిజర్వేషన్ సక్ర మంగా వర్తింప చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంక్షేమ శాఖకు నిధులు కేటాయించడంలో కూడా ప్రభుత్వం పక్షపాత ధోరణి అవ లంభిస్తుందన్నారు. వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన అనేక పథకాలు అమలు చేయాల్సి ఉన్నా బ్యాంకు అధికారులు ముందుకు రావడం లేదని, ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వెంగమ్మ, జాకీర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● జగన్ గెలుపుపై వివాదం ముదిరి...

సిగపట్లకు దిగిన మహిళా న్యాయవాదులు!

ఎంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చిందన్న చందంగా మారింది మహిళా న్యాయవాదుల నడుమ వివాదం. ఉప ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ సందర్భంగా చోటు చేసుకొన్న వివాదం చిలికి చిలికి గాలివానగా మారి ఇరువురు మహిళా లాయర్ల నడుమ వివాదానికి తెరతీసింది. జిల్లా కోర్టు కార్యాలయ ఆవరణలో గల బార్ రూం దీనికి వేదిక అయ్యింది. జగన్ తన సత్తా చాటాడని ఒక మహిళా న్యాయవాది అనగా, అక్కడే వున్న మరో మహిళా న్యాయవాది దీనిని ఖండించిందట. దీంతో మాటా మాటా పెరిగి ఒకరి నొకరు తిట్టుకోవడం మొదలైంది. ఒక దశలో ఇరు వురు మహిళలు న్యాయవాదులం అన్న సభ్యత సంస్కారాలు మరచి బూతు పంచాంగం విప్పారట. నీకు ఆ లాయర్‌తో అక్రమ సంబంధం వుందంటే, నీకు పలానా వాడితో వుందంటూ పత్రికల్లో వ్రాయలేని భాషలో బూతులకు లంఖించుకోవడంతో అక్కడే వున్న మగవాళ్లు వీరి మాటలు వినలేక చెవులు మూసుకోవాల్సి వచ్చిందట. చివరకు ఈ వివాదం మరింత ఉధృతమై ఒకరినొకరు కలబడి గోళ్లతో రక్కుకున్నా రట. ఈ గొడవలో ఒక లాయర్‌కు మెడపై గాయాలు కూడా అయ్యా యట. న్యాయవాదులైన ఇరువురు మహిళలు రాజకీయాలు మట్లాడు కొంటూ కోర్టు ఆవరణ అని మరచి బూతు పురాణాలకు వేదికగా చేయడం మహిళా లాయర్లందరూ సిగ్గు పడాల్సిన విషయం.

● 3నెలలుగా

జీతాల్లేని అంగన్‌వాడీ వర్కర్లు!

జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్ వాడి వర్కర్లకు మూడు నెలల నుండి గౌరవ వేతనం అందడం లేదు. ప్రతి నెల క్రమం తప్పకుండా గౌరవ వేతనం చెల్లించాల్సిన ఆ శాఖాధి కారిణులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అంగన్‌వాడి వర్కర్ల గౌరవ వేతనం గురించి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం వేతనాన్ని 15వందల రూపాయలు చేసింది. పెంచిన వేతనాన్ని విడుదల చేసినప్పటికి సకాలంలో ట్రెజరీకి బిల్లులు సమర్పించలేకపోవడంతో నిధులు వెనక్కు వెళ్లాయి. జిల్లాలోని కొన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో అధికారులు పెంచిన వేతనాన్ని డ్రా చేసి అంగన్ వాడి వర్కర్ల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఎక్కువ శాతం ప్రాజెక్టు లలో వేతనాలు డ్రా చేయలేకపోయారు. పెంచిన వేతనంతోపాటు ప్రతి నెల చెల్లించాల్సిన వేతనం అందకపోవడంతో అల్లాడి పోతున్నారు.

● డిగ్రీ ఫలితాల్లో

మోత మోగించిన చంద్రారెడ్డి డిగ్రీ కాలేజి!


ఇటీవల విక్రమ సింహపురి యూనివర్శిటీ ప్రకటించిన డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో నెల్లూరు చంద్రారెడ్డి డిగ్రీ కాలేజి విద్యార్థులు మోతమోగించారు. బికాం ప్రథమ సంవత్సరం విభాగంలో ఐ.అనూష 400 మార్కులకుగాను 371 మార్కులతో యూనివర్శిటీ ప్రథ మురాలిగా నిలిచింది. బికాం ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎ.స్వాతి 400 మార్కులకుగాను 368 మార్కులు సాధించి యూనివర్శిటీ ప్రథ మురాలుగా నిలిచింది. ఎంఎస్‌సిఎస్ గ్రూపులో కె.హిమబిందు,



విజేతలను అభినందిస్తున్న కాలేజి కరస్పాండెంట్ ప్రతాప్‌రెడ్డి.

ఆర్.లక్ష్మి 96.4 శాతం, ఎం.పద్మప్రియ 95.7, ఆర్.సాయిచందన 95, షేక్ మోహిన్ 94, పి.త్రివేణి 92, ఎం.శిరీష 91, బి.రమణమ్మ 91, శివకుమార్ 90 శాతం మార్కులు పొందారు. ఎంఇసిఎస్ విభాగంలో వెంకట శ్రీరాం 95.3 శాతం, సి.హెచ్.సుమతి 94.4, ఉమ 93, భరత్ 93 శాతం మార్కులు సాధించారు. ఎమ్పీసిఎస్ విభాగంలో స్వాతిర్మయి 92 శాతం మార్కులు సాధించింది. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసి కళాశాల కర స్పాండెంట్ ప్రతాప్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, ఇన్‌ఛార్జి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఘనత!



కాంగ్రెస్‌కు పెట్టని కోటలా ఉండిన కావలి టౌన్‌తోపాటు నియోజ కవర్గం మొత్తంమీద వైకా పాకు పెద్ద మెజార్టీ రావ డం వెనుక ప్రతాప్ కుమార్‌రెడ్డి పడిన శ్రమ ఎంతో ఉందని చెప్పొచ్చు. ఆయన కావలిలో జరి పిన గడపగడపకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య క్రమం నియోజకవర్గంలో విజయవంతమయ్యింది. దీనివల్ల కావలి టౌన్‌లో వైకాపాకు 12వేల మెజార్టీ రావడంతోపాటు నియోజకవర్గం మొత్తంమీద 47వేల మెజార్టీ వచ్చింది. కావలిలో వైఎస్ విజయమ్మ, షర్మిల పాల్గొన్న రోడ్‌షో విజయవంతం చేయడంలోనూ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శ్రమించారు. నియోజకవర్గంలో తనకు మంచి మెజార్టీ తెచ్చిన ప్రతాప్‌కుమార్‌రెడ్డిని నెల్లూరు ఎమ్పీ రాజమోహన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

దేశం గుడిసె కూలింది

8వ పేజీ కొరవ

నగరంలో స్వతంత్రులతో సమానమైన హీనస్థితికి దిగజారిపోయింది. ఆత్మకూరు అయితే చెప్పనే అవసరం లేదు. మూడు నెలల క్రితం జరిగిన కోవూరు శాసనసభ ఉపఎన్నికలలో ఆ పార్టీకి 50వేల ఓట్లు వచ్చాయి. ఇప్పుడదే నియోజకవర్గంలో ఆ సంఖ్య 17వేలకు దిగజారిపోయింది. దానిబట్టే నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎంతగా పతనమైపోయిందో, ఉనికి కోల్పోయే పరిస్థితికి చేరుకొన్నదో అర్థం చేసుకోవచ్చు.

ఇంతకాలం తెలుగుదేశం గొప్పదనం – ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కార్యకర్తల వ్యవస్థ పటిష్టంగా వుండడం. కానీ ఇప్పుడది చెల్లా చెదురయ్యే పరిస్థితి ఏర్పడింది. డిపాజిట్లు కూడా కోల్పోయే స్థాయికి పార్టీ పతనమౌతుంటే, ఏ కార్యకర్తకు మనోధైర్యం వుంటుంది చెప్పండి? తెలుగుదేశం దిగజారుడు మొదటి కారణం, నాయకత్వ లోపం రెండవ కారణం – కాంగ్రెస్‌ను వదలిపెట్టి తెలుగుదేశం పార్టీనే లక్ష్యంగా చేసుకొని జగన్ దాడి జరపడం. ఓదార్పు యాత్ర పేరుతో జగన్ వీధులలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సభలోనూ ఆయన తెలుగుదేశాన్నే తన శత్రువుగా పరిగణించి, విమర్శిస్తున్నాడు. సాక్షి పత్రికలో ప్రతిరోజు అదే మోస్తరు వార్తలు. ఒక ఉద్యమం వలె చంద్రబాబు పైన, తెలుగుదేశం పార్టీ పైన దాడి చేస్తూ వచ్చాడు జగన్. దాన్ని తిప్పికొట్టడంలో చంద్రబాబు విఫలమైనాడు. ఈ పరిణామాల వల్ల అధికార పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగుదేశాన్ని చూడలేకపోయారు ప్రజలు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు జగన్‌కు వలస వెళ్లింది తప్ప, వారికి దక్క లేదు. అందువల్లనే 30ఏళ్లుగా పదిలంగా వుండిన ఓటు బ్యాంకు ఈ ఎన్నికతో తుడిచి పెట్టుకొనిపోయింది.

జిల్లాస్థాయిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వైఫల్యం దీనికి జత అయ్యింది. ఆయన నిఖార్సైన రాజకీయవాది. పూర్తికాలం పార్టీ కోసం పని చేసే ఓపిక వుంది. కష్టం వస్తే ఆదుకోవడానికి ముందు వుంటాడు. కానీ దాదాపు తొమ్మిదేళ్లుగా నెల్లూరు నగరంలో పార్టీకి ఒక దిశ దశ నిర్దేసించడంలో విఫలమైనాడు. రమేష్‌రెడ్డి రాజకీయాలకు పార్టీని బలి పెట్టాడు. రమేష్‌రెడ్డికి బదలు ఒక కొత్త నాయకుడిని పెంచలేకపోయాడు. జిల్లా కేంద్రంలో పార్టీ ఉనికి కోల్పోవడం జిల్లా మొత్తం మీద ప్రభావం చూపింది. ప్రతిపక్షంగా ప్రజల దృష్టిని ఆకర్షించాలంటే ఏ ఆందోళన అయినా జిల్లా కేంద్రంలో జరగాలి. కానీ అది వీలు కాలేదు. ఫలితం ఈ అవమానం. ఈ నేపథ్యంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇంకా జిల్లా సారధ్య బాధ్యత కొనసాగించడం ఆయనకు మంచిది కాదు, పార్టీకీ శ్రేయం కాదు. గౌరవంగా పక్కకు తప్పుకొని కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం మంచిది.

కిరణ్ కుర్చీ భద్రం

మొదటి పేజీ కొరవ

మలిరెడ్డి రంగారెడ్డి, మలిరెడ్డి రామిరెడ్డి సోదరుల ఉదంతం ఇందుకొక ఉదాహరణ. తామిద్దరికీ టిక్కెట్లు ఇస్తే పార్టీ మారుతామని రంగారెడ్డి ప్రతిపాదించాడట. అందుకు జగన్ ఇష్టపడలేదు. మీలో ఒకరికి మాత్రమే, అది కూడా నేను చెప్పిన నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధపడితేనే నా పార్టీలోకి రమ్మని చెప్పాడట జగన్. అన్నదమ్ములలో ఒకరు పదవీ త్యాగం చేయాలని షరతన్న మాట. అందుకు వారు ఇష్టపడడం లేదు. త్యాగం అంటూ చేయవలసి వస్తే ఎవరు అన్నది వారు తేల్చుకోలేక పోతున్నారు. సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గాదె వెంకటరెడ్డి విషయంలోనూ ఇటువంటి పరిస్థితే ఎదురైంది. తనకు, తన కుమారుడికి టిక్కెట్లు ఇస్తామని హామీ ఇస్తే వలస వచ్చేస్తామని, తనతోపాటు డిఎల్.రవీంద్ర రెడ్డిని కూడా తీసుకొని వస్తానని వర్తమానం పంపాడట గాదె వెంకటరెడ్డి. కానీ జగన్ అందుకు సమ్మతించలేదు. మీ ఇద్దరికీ కాకుండా మీ కోడలికి ఒక్కదానికి మాత్రమే టిక్కెట్ ఇస్తానని, ఇష్టం వుంటే రమ్మని ప్రత్యుత్తరం ఇచ్చాడట జగన్. చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు జగన్ నుంచి ఇటువంటి తిరస్కారమే ఎదురౌతున్నది. దానితో రెండేళ్లపాటు అధికారాన్ని వదలుకొని, టిక్కెట్ హామీ లేకుండా పార్టీ మారడం ఎందుకనే ధోరణితో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గుట్టుగా వుండిపోతున్నారు. దీన్నిబట్టి కిరణ్ సర్కారుకు జగన్ విధానాలే శ్రీరామ రక్షగా వున్నాయని చెప్పవచ్చు. కిరణ్ సర్కారుకు ఇప్పట్లో ధోకా లేదు. ఆయన గద్దె దిగడు. అయితే ఢిల్లీలోని అధిష్టానం మాత్రం కిరణ్, బొత్సాల పట్ల చాలా అసంతృప్తితో వున్నట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలో జగన్ గాలిని అడ్డుకోవడం వీరిద్దరి వల్ల అయ్యే పని కాదని భావిస్తున్నారు ఢిల్లీ పెద్దలు. రాష్ట్ర రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేసే కీలక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మాత్రమే జగన్ ప్రభావాన్ని తగ్గించగలమన్నది వారి భావన. అందుకు తెలంగాణ అంశాన్ని ఒక తురుపు ముక్కవలె వాడుతారని అంచనా వేస్తున్నారు పరిశీలకులు. మజ్లిస్, టిఆర్ఎస్, రాయలసీమ కాంగ్రెస్‌వాదులు ముగ్గురికీ సంతృప్తి కలిగే విధంగా కర్నూలు, అనంతపురం జిల్లాలను కలిపి రాయల తెలంగాణ ప్రకటిస్తే ఎట్లా వుంటుందనే ఆలోచన చేస్తున్నట్లు వినికిడి. రాష్ట్రపతి ఎన్నికల తర్వాత నిర్ణయం వెలువడ వచ్చునని చెప్తున్నారు.

జనవాణి

2వ పేజీ కొరవ

ఇన్‌ఛార్జ్ గులాంనబి ఆజాద్ చెప్పడాన్ని బట్టి కాంగ్రెస్ కుట్రలో భాగంగానే జగన్‌పై తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపారనే విషయం స్పష్టమవుతుంది. సిబిఐతో కలసి కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ప్రయోజనం వుండదు.

బి.ఆర్.శాలి కావలి

సాహిత్య సంచలనం గతి తర్క "వివేచన"

2003 సంవత్సరం నుండి 2011 సంవత్సరం వరకు 'అరుణతార', 'ఆంధ్రజ్యోతి', 'విరసం' పత్రికలలో కామ్రేడ్ వి.చెంచయ్య రాసిన సాహిత్య సంచలన వ్యాసాల సంపుటే "వివేచన"గా మన ముందుకు వచ్చింది. మనల్ని ఆలోచింపజేస్తుంది.

సూక్ష్మంగా ఆలోచన చేస్తే సమాజం రెండు వర్గాలుగా చీలి ఉంటుంది. ఒక వర్గంవారు శ్రమ శక్తితో "సంపద"ను ఉత్పత్తి చేసేవారు కాగా, మరొక వర్గం ఉత్పత్తి సాధనాలను గుప్పిట్లో ఉంచుకొని శ్రమచేయక అన్ని సౌకర్యాలు, విలాసాలు, అనుభూతులు, అనుభవించువారు. వీరికి రాజ్యాంగము అండగా నిలుస్తుంది.

శ్రమ జీవులు కనీస అవసరాలైన "కూడు, గూడు, గుడ్డ" కొరకు నోరువిప్పితే "శాంతి భద్రతల"కు భంగమంటూ లాఠీలు, తుపాకులు పేదల గుండెలపై నాట్యమాడుతాయి. దళిత స్త్రీలపై మూకుమ్మడి మానభంగాలు జరిగినపుడు, ఇదేమి న్యాయమని ఎదురు తిరిగితే గృహదహనాలు, ఊచకోతలు యదేచ్ఛగా జరుగుతాయి. బడుగు వర్గాలు కొంచెము చైతన్యమై రాజకీయ నాయకుల నల్లధనాన్ని, అవినీతిని, కుంభకోణాల్ని, ప్రకృతి వనరుల దోపిడీని, మానవ హక్కుల కాలరాతను, విప్లవకారుల నేలరాతను, రాజ్యహింసను, స్పెషల్ ఎకానామిక్ జోన్ (సామ్రాజ్యవాదుల వరప్రసాదాలు స్పెషల్ ఎక్స్‌ప్లాయిటేషన్ జోన్) (సెజ్)లను ప్రశ్నిస్తే చాలు విప్లవకారులని, విధ్వంసకారులని ముద్రవేసి హతమారుస్తుంది.

రైతాంగం గిట్టుబాటు ధరలకు, సాగునీరు, త్రాగునీరు, కల్తీలేని ఎరువులు, మందుల కొరకు, మధ్య తరగతి ప్రజలు నిత్యావసర సరకుల ధరలు అదుపునకు, విద్య, వైద్య సదుపాయాలకు, ఉపాధి కల్పనకు గళం విప్పితే దోపిడీదారుల చుట్టాలైన చట్టాలలో ఇరికించి, న్యాయస్థానాలలో ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు త్రాగించి చివరకు జైలు పాలు చేస్తుంది. ఉన్నవారు 'లైసెన్సుల' పేరుతో ఆయుధాలు ఉపయోగిస్తే రాజ్యాంగబద్ధం. లేనివారు కర్రనైనా ఆయుధంగా చేతబూనితే రాజ్యాంగ విరుద్ధం.

ఇలాంటి సమాజంలో కవులు, కళాకారులు ఎవరి వైపు మొగ్గాలి? సాహిత్య గమనం ఎలాసాగాలి అనే నేపథ్యంలో "గతి తార్కిక చారిత్రక భౌతిక వాద" దృక్పథంతో సమాజ పురోగమనానికి శ్రమించి, ప్రాణత్యాగాలు చేసిన రచయితలెవ్వరు? "సామాజిక చైతన్యం" గల రచయితల భావ పరిణామ క్రమము ఎలా పురోగమించింది. "సామాజిక స్పృహ కల్గినవారు', సామాజిక స్పృహలేనివారు, వారి తిరోగమన రచనలు ఏమి, వారి స్వభావమేమిటి? ప్రజలను అమాయకులను చేసి సాహిత్యాన్ని వ్యాపారపు సరుకుగా మార్చి అమ్ముకొని బతికే "గొప్ప రచయిత"లెవ్వరు? దోపిడీదారుల కొమ్ము కాస్తూ పాలకపక్షం బిరుదులు, సన్మానాలు పొందుతూ నోరులేని బడుగుల బాధలు, కష్టాలు, కన్నీళ్లు పట్టని, గిట్టని రచయితలెవ్వరు? వారి స్వభావమేమిటి? అనే విషయాలపై కామ్రేడ్ వి.చెంచయ్య "గతి తార్కిక చారిత్రక భౌతికవాద" దృక్పథంతో "వివేచన" చేసిన విధానము చాలా శాస్త్రీయంగా ఉంది. "వివేచన" సాహిత్య వ్యాసాలను విహంగ దృష్టితో చూచిన పుడు ప్రజా కవులుగా గురజాడ, రావిశాస్త్రి, శ్రీశ్రీ, కొడవగంటి కుటుంబరావు, చెరబండ రాజు, త్రిపుర నేని మధుసూదనరావు, కె.వి.ఆర్, శివసాగర్ మొదలగువారు "గతి తార్కిక చారిత్రక భౌతికవాద" దృక్పథంతో, సామాజిక చైతన్యం కొరకు బాధ్యతగా రచనలు చేశారని రచయిత అభిప్రాయపడ్డాడు.

మరొక పార్శ్వంలో "హేతుబద్ధమైన" తాత్విక వాదనను చేర్చుకోకపోతే మార్క్సు ఆలోచన పరిపూర్ణం కాదని" బాలగోపాల్ అభిప్రాయపడుతూ మార్క్సిజానికి దూరం జరిగాడు కానీ మానవ హక్కుల కొరకు చివరకంటా పోరాడిన ప్రజా రచయితని అభిప్రాయపడ్డాడు. అలాగే చేకూరి రామారావు గొప్ప సాహిత్య విమర్శకుడైనప్పటికీ ఎందుకో కమ్యూనిస్టులు, విప్లవ రచయితల పట్ల కాస్త అసహనం ప్రదర్శించాడని, అలాగే వేగుంట మోహన్ ప్రసాద్ గొప్ప రచయిత అయినప్పటికీ "వ్యక్తి స్వేచ్ఛను సామ్యవాదం కాలరాస్తుందని" మరియు "గ్లోబలైజేషన్ కన్నా సామ్యవాదమే ప్రమాదకరమని" అర్థం పర్థంలేని ప్రేలాపన కవిత్వం చెప్పాడని, అలాగే విశ్వనాధ సత్యనారాయణ గూర్చి ఆధునిక కవి తిలక్ మాటల్లో "విశ్వనాధ వారు వెతగ్గా వెతగ్గా వేదకాలం ఇంకా వెనక్కి పోయిందట" అని ఆయన తిరోగమన సాహిత్యాన్ని ఒక్కమాటలో చెప్పాడు. అలాగే యండమూరి వీరేంద్రనాథ్ గూర్చి బాలగోపాల్ మాటల్లో చెప్పుతూ "ఎప్పుడు ఏ వస్తువు అమ్ముడుపోతుందంటే ఆ వస్తువులు తయారు చేయడం పెట్టుబడిదారుడి స్వభావం. సాహిత్యాన్ని కూడా అమ్మకపు సరుకుగా తయారు చేయడం యండమూరికి తెలిసిన విద్య అని అంటాడు. అలాగే బాలగోపాల్ మాటల్లోనే గుంటూరు శేషేంద్ర శర్మ తన "కవిసేన మానిఫెస్టో"లో చూపిన చాపల్యాన్ని, పైత్యాన్ని ఈ క్రింది విధంగా వివరిస్తాడు.

"బాహ్య ప్రపంచానికీ, వ్యక్తి చైతన్యానికి నిరంతరం ఒక అన్యోన్య క్రియ జరుగుతూ ఉంటుందని, ఈ క్రమంలో వ్యక్తి చైతన్యం ఎంతో కొంత మారుతూ ఉంటుందని, మనిషి వ్యక్తిత్వం ఈ క్రమంలో ఏర్పడుతుందని అందుకే ఆ వ్యక్తిత్వం మీద సమాజం తాలుకు ముద్ర ఉంటుందని" సామాజిక మనస్తత్వ శాస్త్రవేత్తలు చెప్పిన సర్వజనీన సూత్రాన్ని కవులకు పరిమితం చేయడం శేషేంద్ర చేసిన మొదటి తప్పు. దానికి తన చాపల్యం చేర్చి "ఆత్మీకరణ" అంటే 'అనుభూతిలో జలకాలాట' అని తీర్మానించడం రెండవ తప్పు. ఇదే "మార్క్సిజం" అని బుకాయించడం, మార్క్సిస్టు రచయితల్నీ వక్రీకరించడం క్షమించరాని తప్పు అని కడిగి పారేశాడు.

నేటి యుగం మత యుగం కాదు, రాజకీయ యుగం. ఒకనాడు మత వ్యవస్థ నిర్వహించిన "దుష్ట పాత్ర"ను ఈనాడు రాజకీయాలు నిర్వహిస్తున్నాయి. కావున పురోగమన రాజకీయాల కోసం "మార్క్సిస్టు సిద్ధాంత సాహిత్యం" అనివార్యం అంటూ నేటి సాహిత్యం సామాజిక వాస్తవికతకు అద్దం పట్టిందా లేదా అని చూడాలి. ఆ "వాస్తవికత" పాలక పక్షానికి అనుకూలంగా ఉందా, ప్రజాపక్షానికి అనుకూలంగా ఉందా అని చూడాలి. ఆ కోణంలో శ్రామిక వర్గ దృక్పథంతో తప్పుల్నీ, ఒప్పుల్నీ నిర్భయంగా ప్రకటించి, విశ్లేషించిన నిజమైన సాహిత్య విమర్శకుడు కామ్రేడ్ చెంచయ్య ఎంతైనా అభినందనీయుడు.

పుస్తకసమీక్ష

వివేచన

రచయిత : **వి.చెంచయ్య**

సమీక్షకుడు : **రాచపాళెం రఘు**


వెల: రూ.50/- పుటలు: 128

ప్రతులకు: వి.చెంచయ్య, సాహితీ నిలయం, డోర్ నెం.10-40-15 ఎ/1, జనతాపేట నార్త్, కావలి, నెల్లూరుజిల్లా - 524 201

ఫోన్: 08626-242277, సెల్: 94406 38035

పదరంగం -21

నిర్వహణ : బాబాజీ



అడ్డం

1. మేలైనది (4)
3. భూమి (3)
5. తన యొక్క (2)
7. జుట్టు, కొప్పు (2)
8. ప్రారంభం (3)
9. మూతి మీద మొలిచేది (2)
12. జంట (2)
13. జ్యేష్ఠ మాసానికి ముందు నెల (5)
16. సరసం (3)
17. హోప్ (2)
18. అగ్రిమెంట్లు (5)
20. వెంటనే (3)
22. నవ్వించేవాడు (5)
24. నామధేయం (2)
25. కర్ణుని కర్ణాభరణాలు (7)
26. ప్రేయసి (4)

నిలువు

1. మేలు కోరేవాడు (5)
2. అత్యంత వైభోగం (7)
4. సముద్ర కల్లోలం (3)
5. రాత్రి సమయం (2)
6. అందరి అమ్మ (4)
10. ఎటు నుంచి అయినా సంతోషమే (3)
11. ఒక నక్షత్రం, ...పుట్టి పుబ్బలో పోయి నట్లు అని సామెత (2)
12. యువతి (4)
14. ఇంకోదారి (4)
15. పది, స్థితి కూడా (2)
16. ఎల్లప్పుడు (3)
17. అడవి లక్షణం (4)
18. తామ్రము (2)
19. నెపం (2)
20. సంబరాలు (4)
21. ఇష్టాలు, కోరికలు (3)
23. విష్ణుమూర్తి నివాసం (3)
24. పెనం మీద వేగి పేలినవి (3)

సమాధానాలు

పదరంగం -20

ప్రా	చీ	2న	కా	3లం		4అ	5మీ	6నా		7నా
య		యా		8ఖి	న్న	వ	ద	న		య
శ్చి		గ		ణి		గా			9ఆ	కు
త్తం		10రా	11శి		12స	హ	13చ	రి		డు
	14ఆ		ర	వి		15న	ర	హ	16రి	
17సే	న		స్త్రై		18ఆ		ణా		19వా	ది
	20ప	య	నం		21మో	కా	లు		ర్డు	
	కా			22అం	దం			23మ		
24మా	య	గా	డు			25అ	26కా	ర	ణం	
ని				27కా	ల	నా	ళి	క		28త
29నీ	రా	జ	నం		30ఇ	స	క		31శి	ల

సంక్షిప్త సింహపురి


యూనివర్సిటీ డిగ్రీ ఫలితాలు విడుదల!

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మొదటి, రెండవ సంవత్సరం బిఏ, బిబిఏ, బిబిఎం, బిసిఏ, బికాం, బిఎస్‌సి, బి.ఎ (ఓ.ఎల్) ఫలితాలను 16వతేదీ యూనివర్సిటీ పరిపాలనా భవనంలో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజారామిరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో 40.3శాతం ఉత్తీర్ణత, రెండవ సంవత్సరం 41.6శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫలితాల్లో బాలుర కన్నా బాలికలు మంచి ప్రతిభ కనపరచారని తెలిపారు. ఉత్తీర్ణతా శాతం మరింత పెంచే దిశగా కృషి జరుపుతామన్నారు. రాబోయే విద్యాసంవత్సరం నుంచి మరింత ముందుగా పరీక్షలు జరిపి ఫలితాలను విడుదల చేయడం జరుగుతుందన్నారు.

ఈ కాలేజీల్లో చేర్చొద్దు!

ఇంటర్మీడియట్ బోర్డు అనుమతులు లేకుండా జిల్లాలో అక్రమంగా పలు కళాశాలలు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని, అటువంటి కళాశాలలో చేరిన విద్యార్థులకు ఎటువంటి నష్టం జరిగినా ఇంటర్మీడియట్ బోర్డు బాధ్యత వహించదని ఆర్ఐఓ పరంధామయ్య స్పష్టం చేశారు. అదేవిధంగా అనుమతులు లేని కళాశాలల జాబితాను ప్రకటించారు. ఇందులో పొదల కూరులో ఎస్‌పిబిఐడి జూనియర్ కళాశాల, కలువాయిలో నవభారతి జూనియర్ కళాశాల, నార్తుమోపూరులో శ్రీచైతన్య ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కొత్తగుంటలో టిఎంఆర్ జూనియర్ కళాశాల, రాపూరులో శ్రీ వినాయక జూనియర్ కళాశాల, బుచ్చిరెడ్డిపాళెంలోని సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల తదితరాలు వున్నట్లు వివరించారు.

సిబ్బందిని అభినందించిన కమిషనర్!



నెల్లూరుసిటి, రూరల్ నియోజక వర్గాల్లో ఉప ఎన్నికలను పారదర్శంగా నిర్వహించడానికి సహకరించిన కార్పొరేషన్ అధికారులను కమిషనర్ డాక్టర్ టిఎస్ఆర్ ఆంజనేయులు అభినందించారు. 16వతేది కార్పొరేషన్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు ఉపఎన్నికలకు సం బంధించిన విధుల్లో పాల్గొన్న అధికారులు చాలాచక్కగా పని చేశారని ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు పకడ్బందీగా నిర్వహించారని, భవిష్యత్తులోనూ అధికారులు ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద శానిటేషన్, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించిన సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఏసు రత్నం, డిప్యూటీ కమిషనర్ కె.భాగ్యలక్ష్మి, శానిటరీ సూపర్ వైజర్లు శివనాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, హెల్త్ ఆఫీసర్ సుబ్బరాజు, మేనేజర్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరపురానికి వరద ముప్పు!


నెల్లూరు వెంకటేశ్వరపురానికి పొంచి వున్న వరద ముప్పు నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు జిల్లా కలెక్టర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు. పెన్నానదికి ఉత్తరంలో వున్న మట్టి కట్ట త్రవ్వేసి బ్రిడ్జి క్రింద ఇళ్లు నిర్మించి ఉంటున్నారని, దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు వరద ముప్పు తప్పదన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి కట్టకు మట్టిని వెంటనే వేయించి వెంకటేశ్వరపురాన్ని వరద ముప్పు నుంచి కాపాడాలన్నారు. పెన్నానదికి ఇరువైపులా వున్న కట్టను పటిష్టపరచాలన్నారు. పెన్నానదిలో ఇక ముందు ఇళ్లు కట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

మంచి మెజార్టీతో గెలిపించారు!

నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను ప్రజలు గౌరవ ప్రదమైన భారీ మెజార్టీతో గెలిపించారని ఆ పార్టీ జిల్లా మహిళా విభాగం కన్వీనర్ అనిత అన్నారు. 16వతేది దర్గామిట్టలోని మేకపాటి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై వున్న అభిమానం, మేకపాటి సోదరులపై వున్న విశ్వసనీయతకు ఉప ఎన్నికల్లో జిల్లా ప్రజలు పట్టం కట్టారన్నారు. మహిళా విభాగం బలోపేతానికి కృషి చేసి పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని నెల్లూరు మాజీ మేయర్ పులిమి శైలజ చెప్పారు.

ఆవు కడుపులో 70 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు

నగరంలో ప్లాస్టిక్ కవర్లను నిషేదించామని అధికారులు చెప్తున్నా అవెక్కడా అమలు కావడం లేదనేందుకు ఆవు కడుపులో వున్న 70 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలే నిదర్శనం. ఎంతగా ప్లాస్టిక్ ప్రమాదకరంగా మారిందో దీనిని బట్టే అర్థమవుతుంది. అనారోగ్యానికి గురైన ఆవును యజమాని పశువుల ఆస్పత్రికి తీసుకొని రాగా అక్కడి వైద్యులు దాని పొట్టలో వ్యర్థాలున్నట్లు గుర్తించారు. పశువైద్యుడు డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పది మంది వైద్యులు శస్త్ర చికిత్స చేసి ఆవు జీర్ణాశయం నుంచి దాదాపు 70 కిలోల ప్లాస్టిక్ కవర్లను బయటకు తీశారు. ఇంత పెద్ద స్థాయిలో వ్యర్థాలు ఆవు కడుపులో వుండడం వైద్యులను ఆశ్చర్యచకితులను చేసింది. ఇలాంటి పరిస్థితి మరెన్ని మూగజీవులకు ఎదురుకానుందో?



రైతు లోకం

తొలకరిలో పెసర సాగు!

ప్రస్తుతం జిల్లాలో తొలకరి జల్లులు పడుతున్నాయి. కాల్వలు, చెరువులు క్రింద వరిసాగు చేసే రైతులు వరికి ముందు పెసరసాగు చేసుకోవచ్చని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. పచ్చిరొట్టపైరుగా భూమిలో కలియదున్ని భూసారాన్ని పెంచవచ్చు. దీనివల్ల వరికి ముందు ఒక పంటను తీసుకొని పెసరరొట్టను దమ్ములో తొక్కించి వరినాట్లు వేసుకోవచ్చు. తొలకరి వర్షాలు పడినవెంటనే చవుడు లేనటువంటి అన్ని రకాల నేలల్లో పెసరసాగు చేసుకోవచ్చు.

రకాలు

ఎల్‌జీజీ-407, ఎల్‌జీజీ-460, 450 టిఎం- 95 వంటి రకాలను సాగు చేయవచ్చు. నేలలో సరిపడినంత పదును చేరినప్పుడు ఎకరానికి 10-12 కిలోల విత్తనాన్ని చల్లుకోవాలి. పెసరపంటకు ప్రత్యేకంగా ఎరువులు వెయ్యనవసరం లేదు. గత సీజన్‌లో వరికి వేసిన ఎరువులు నేలలో మిగిలి వుంటాయి. కాబట్టి పెసర పంట వీటిని ఉపయోగించుకొని పెరుగుతుంది.

ఎరువులు

పెరుగుదల తక్కువుగా వుంటే పైరు 25 - 30 రోజులు వున్నప్పుడు ఎకరానికి 10-15 కిలోల యూరియా వేస్తే పైరు ఏపుగా పెరుగుతుంది. ఈ విధంగా సాగు చేస్తే పెసర రకాన్ని బట్టి 60-70 రోజుల కాలానికి 80శాతం కాయలు ఎండి కోతకు వస్తాయి. అప్పటికి వరినాట్లు వేయడానికి పరిస్థితులు అనుకూలిస్తే పెసరరొట్టను దమ్ములో కలియ దున్ని నాట్లు వేసుకోవచ్చు. నాట్లు వేయలేని పరిస్థితిలో పెసరను అలాగే పొలంలో కొన సాగించి రెండో కోత తీసుకోవచ్చు. ఈ విధంగా సాగు చేస్తే పెసర పైరు ఎకరానికి 3-4 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. కాయలు కోసిన తర్వాత పెసరరొట్ట 3-5 టన్నులు వుంటుంది. దీని నుంచి నత్రజని, భాస్వరం, పొటాషియం నేలకు చేరుతుంది. దీని వల్ల వరికి వేసే పోషకాలను 20శాతం తగ్గించవచ్చు. కాబట్టి వరికి ముందు పెసర సాగు చేస్తే రైతులకు ఆదాయం పెరిగి భూసారం కూడా మరింత వృద్ధి చెందుతుంది.

Regn.No. : RN 1156 / 57 J/Nellore/008/12-14

జగన్ కూడా జంకుతున్నాడు!



- తెలంగాణలో ప్రవేశమెట్లా అన్న ఆలోచనలో జగన్.
- గోదావరి జిల్లాల్లో ఎదురుదెబ్బపై ఆలోచన.
- ఉపఎన్నికలలో వచ్చిన ఓట్లు రెండేళ్ల తర్వాత వస్తాయా అన్న సందేహం?
- సంక్షోభంలో కాంగ్రెస్, తెలుగుదేశం.



విడవలూరు మండలం రామతీర్థంలో వెలసిన రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సముద్ర స్నానానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన జనం.

ఉపఎన్నికలలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు రెండింటినీ చావు దెబ్బ కొట్టాడు వైఎస్.జగన్. చిన్న దెబ్బ కాదది. దాని తాకిడికి ఉభయ పార్టీలూ అల్లరి పాలయ్యాయి. అల్లకల్లోలమై పోతున్నాయి. సంక్షోభంలో కూరుక పోతున్నాయి. భవిష్యత్తు మీద బెంగ పెట్టుకొన్నాయి. రేపన్నది లేదనే వేదాంతంలోకి జారుకొంటున్నాయి. కానీ విచిత్రంగా ఇంచుమించు జగన్ కూడా అదే పరిస్థితిలో వున్నాడు. ఆయనలో ఈ ఫలితాలు ఆనందం కంటే ఆందోళన కల్గిస్తున్నాయి. భయం రేకెత్తిస్తున్నాయి. జగన్ లక్ష్యం ఉపఎన్నికలలో గెలవడం కాదు; ముఖ్యమంత్రి కుర్చీ ఎక్కడం. అందుకు ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ మూడు ప్రాంతాలలో ప్రజాదరణ కావాలి. కనీసం 160 స్థానాలు గెలవాలి. అయితే ఈ ఫలితాలు ఆ ఆశను కల్గించడం లేదు.

గోదావరి జిల్లాలలో జరిగిన నరసాపురం, రామచంద్రాపురం నియోజకవర్గాలలో ఓటమి అత్యంత కలవరం కల్గించే అంశం. కోస్తాంధ్రకు గుండెకాయ వంటి జిల్లాలవి. దాదాపు 34 స్థానాలు ఈ రెండు జిల్లాలలోనే వున్నాయి. ఆ జిల్లాలలో పార్టీ బలపడకుంటే చాలా ప్రమాదం. మరొకప్రక్క శ్రీకాకుళం జిల్లాలోనూ చెప్పుకోదగిన మెజార్టీ రాలేదు. నరసన్నపేటలో కొద్ది తేడాతో మాత్రమే గట్టెక్కాడు జగన్ అభ్యర్థి. అరెస్టు అయిన సానుభూతి ఒక ఉప్పెన వలె వెల్లువెత్తినప్పుడే మెజార్టీ స్వల్పం అయితే, రెండేళ్ల తర్వాత జరగబోయే ఎన్నికలలో ఆ జిల్లాలలో పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న.


తెలంగాణ ప్రజలు జగన్‌ను నిరాశ పరచారు. పరకాల స్థానంలో కొండా సురేఖ గెలిచి వుంటే రాష్ట్ర రాజకీయాలలో ఈపాటికే పెను మార్పులు వచ్చేవి. కానీ ఎంత ప్రయత్నం చేసినా అక్కడ నిలదొక్కుకోవడం వీలు కాలేదు. టిఆర్ఎస్ గెలిచింది కొద్ది తేడాతో మాత్రమే అయినా అందుకు చాలా కారణాలున్నాయి. కొండా సురేఖ... టిఆర్ఎస్ అభ్యర్థి పేరే కల్గిన ఐదుగురు స్వతంత్రులను రంగంలోకి దింపింది. వారిలో ఒకరికి ఆటో గుర్తు, ఒకరికి మోటార్ సైకిల్ గుర్తు కేటాయించేట్లు చూసింది. టిఆర్ఎస్ కారు గుర్తుకు, వీటికి దగ్గరి పోలికలుండడంతో ఓటర్లు గందరగోళపడ్డారు. ఈ రెండు గుర్తుల మీద 7వేల ఓట్లు పడ్డాయి. మరొక ప్రక్క బిజెపి అభ్యర్థిని ఇక్కడ నిలబెట్టడం కూడా కొండా సురేఖ వ్యూహమే. బిజెపి రాష్ట్ర నేత కిషన్ రెడ్డికి, జగన్‌కు దగ్గరి సంబంధాలున్నాయి. గత ఎన్నికలలో కిషన్‌రెడ్డిని ఒక వ్యూహం ప్రకారం ఎమ్మెల్యేగా గెలిపించింది వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అన్న విషయం అందరికీ తెలుసు. పైగా కిషన్‌రెడ్డి గాలి జనార్దనరెడ్డికి చాలా దగ్గరివాడు. వీటన్నిటి వల్లనే బిజెపి అక్కడ పోటీకి దిగింది. తెలంగాణ వాదం ఓట్లు దాదాపు 8వేలు చీల్చింది. రేపు 2014లో తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలలో ఇటువంటి వ్యూహాలు అమలు చేయడం వీలయ్యే పని కాదు. ఇన్ని చేసినా కొండా సురేఖ గెలవలేదంటే, తెలంగాణ ప్రజలకు జగన్ పట్ల సానుభూతి కంటే తెలంగాణ వాదం మీదనే మక్కువ ఎక్కువ అన్నది ఒప్పుకొని తీరవలసిన నిజం. 119 స్థానాలున్న తెలంగాణలో సరైన స్థానం దొరకకుంటే, ఎవరూ ముఖ్యమంత్రి కాలేరు.

మరొకప్రక్క చంద్రబాబు నాయుడు తీవ్రమైన నిరాశా నిస్పృహలకు లోనైనాడు. తనకు, తన పార్టీకి ఇప్పట్లో అధికారం రాదన్న నిజం ఆయన్ను, ఆయన పార్టీ నేతలను కలవర పెడుతున్నది. నాకు ఒక కన్ను పోయినా ఫర్వాలేదు, అవతలివాడికి రెండు కళ్లూ పోవాలని కోరుకోవడం రాజకీయ వాదుల లక్షణం. ఆ లెక్కలో, రేపటి ఎన్నికలలో జగన్ ముఖ్యమంత్రి కాకుండా చూడడానికి ఎన్ని ఎత్తులైనా వేస్తాడు చంద్రబాబు. శాసనసభలో ఎవరికీ మెజార్టీ రాని పరిస్థితి కల్పించి, జగన్‌ను అడ్డుకోవాలన్నది చంద్రబాబు వ్యూహంగా వుండబోతుంది. దాన్ని ఎదుర్కోవాలంటే తెలంగాణలో స్థిరపడాలి. అది జరగాలంటే, తాను తెలంగాణకు అనుకూలమని స్పష్టంగా ప్రకటన చేయాలి. అది జగన్‌కు ఇష్టం లేదు.

ఉపఎన్నికలలో వచ్చినన్ని ఓట్లు రెండేళ్ల తర్వాత జరిగే సాధారణ ఎన్నికలలో రాకపోవచ్చునన్నది ఇంకొక భయం. అప్పటికి రాజకీయ పరిస్థితులలో, ప్రజల ఆలోచనలలో ఎన్నో మార్పులు వస్తాయి. అప్పటివరకు సానుభూతి పవనాలను పదిలంగా కాపాడుకోవడం జరిగే పని కాదు. ప్రజలలో ఇతర రెండు పార్టీలను భ్రష్టు పట్టించడమొక్కటే తాను బాగు పడడానికి మార్గమని భావిస్తున్నాడు జగన్. ఈలోగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీని వ్యవస్థీకృతం చేయడం కూడా అవసరం. కానీ తానిప్పుడు జైలులో వున్నాడు. ఎప్పుడు బయటకు వస్తాడో తెలియదు. జైలులో నుంచి పార్టీని పటిష్టపరచడం మాటలు చెప్పినంత సులభం కాదు.

ఏది ఏమైనా ఉపఎన్నికల ఫలితాలలో ఘోరమైన ఓటమితో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు అల్లకల్లోలమైతే, భారీ మెజార్టీలతో గెలిచి కూడా జగన్ భవిష్యత్తును చూసి జంకుతున్నాడు. అదే ఈ ఎన్నికలలో విచిత్రం.

కార్టూన్ స్కేప్



కురిసింది వానా...
మన పార్టీలోనా...
నీ జైలునే ఓట్లుగా...!



Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore. E-mail : jaminryot@yahoo.com